



Truth of News

RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్: మొఘల్ ఇర్షాద్ బేగ్




సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 100 | శుక్రవారం 12 సెప్టెంబర్ 2025 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

## యెమెన్‌పై ఇజ్రాయిల్ దాడిలో

# పెరుగుతున్న మృతులు

- నెతన్యాహును దోషిగా నిలబెట్టాలని పిలుపు
- దాడులు శాంతి యత్నాలకు విఘాతమన్న హమాస్
- ఇజ్రాయిల్ దాడులతో గాజాలో మరో 32 మంది మృతి



గాజా, దోహా - సూర్య వాస్తవం, సెప్టెంబర్ 11

కతార్ రాజధాని దోహాపై ఇజ్రాయిల్ దాడులతో విరుచుకుపడిన నేపథ్యంలో కతార్‌కు మద్దతుగా ప్రాంతీయ మిత్రపక్షాలన్నీ

- మిగతా 2లో..

## తాత్కాలిక నాయకత్వంపై

# కొనసాగుతున్న అనిశ్చితి

- కుల్మాన్ ఘీశింగ్ వైపు మొగ్గు?
- నేపాల్ సంక్షోభ పరిష్కారానికి చర్చలే శరణ్యమన్న నేతలు
- 34కు పెరిగిన మరణాలు

ఖాట్మండు - సూర్య వాస్తవం, సెప్టెంబర్ 11

అరాచక పరిస్థితులను, రాజకీయ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న నేపాల్‌కు తాత్కాలికంగా నాయకత్వ బాధ్యతలు చేపట్టే విషయమై



అనిశ్చితి కొనసాగుతోంది. సుప్రీం కోర్టు మాజీ చీఫ్ జస్టిస్ సుశీల్ కర్కి పేరును తొలుత జెన్ జడ్ యువత ప్రతిపాదించారు. ఆమె వయసు, అర్హతల

- మిగతా 2లో..



## భారత్, మారిషస్

# గమ్యం ఒకటే

- ఇకపై లోకల్ కరెన్సీలో వాణిజ్యం : మోడీ
- వారణాసిలో మారిషస్ ప్రధాని నవీన్‌చంద్ర రామ్‌గులాంతో ప్రధాని భేటీ

వారణాసి - సూర్య వాస్తవం, సెప్టెంబర్ 11

భారత్, మారిషస్ రెండు దేశాలే అయినా వాటి కలలు, గమ్యాలు ఒకటేనని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ఇరు దేశాలు కేవలం భాగస్వామ్యులు మాత్రమే కాదనీ, ఒకే కుటుంబమని వ్యాఖ్యానించారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని వారణాసిలో మారిషస్ ప్రధాని నవీన్‌చంద్ర రామ్‌గులాంతో భేటీ అయిన ప్రధాని ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఈ సమావేశంలో పలు కీలక రంగాల్లో ఇరుదేశాల మధ్య ఒప్పందాలు జరిగాయి. అనంతరం ప్రధాని మోడీ మాట్లాడుతూ మారిషస్ ప్రత్యేక ఆర్థిక మండలి భద్రత, సముద్ర సామర్థ్యాన్ని బలోపేతం చేయడానికి భారత్ కట్టుబడి ఉందని అన్నారు. స్థానిక కరెన్సీలో వాణిజ్యం చేసేందుకు ఇరుదేశాలు నిర్ణయించాయని చెప్పారు.

- మిగతా 2లో..

## రైల్వే ప్రాజెక్టులకు

# సహకరిస్తాం

- భూసేకరణకు రాష్ట్ర సర్కారు సిద్ధంగా ఉంది
- భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా అలైన్‌మెంట్ ఉండాలి
- సమీక్షలో సీఎం ఎ.రేవంత్‌రెడ్డి

హైదరాబాద్- సూర్య వాస్తవం, సెప్టెంబర్ 11

రాష్ట్రంలోని పెండింగ్ రైల్వే ప్రాజెక్టులు, లైన్లను వేగవంతంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. అవసరమైన నిధులను సమకూర్చటంతో పాటు భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని నొక్కి చెప్పారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ప్రాజెక్టుల అలైన్‌మెంట్లు ఉండాలనీ, దూరాభా రం తగ్గించి, అంచనా ఖర్చును కూడా తగ్గించుకోవాలని సూచించారు. ప్రయాణికులకు వేగవంతమైన రవాణా సదుపాయాలు అందించటంతో పాటు కొత్తగా వేసే రైలు మార్గాలన్నీ ఆయా ప్రాంతాల సర్వతోముఖాభివృద్ధికి ఉపయోగపడేలా ఉండాలని ఆకాంక్షించారు. ప్రధానంగా పర్యాటక కేంద్రాలు, పారిశ్రామిక అవసరాలను దృష్టిలో



ఉంచుకోవాలన్నారు. విదేశాల తరహాలో రైలు, రోడ్డు, పోర్ట్ కనెక్టివిటీని అధునాతనంగా అభివృద్ధి చేయాలని ఆదేశించారు. రైల్వే పెండింగ్, ప్రతిపాదిత ప్రాజెక్టులపై సీఎం రేవంత్‌రెడ్డి గురువారం హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో దక్షిణ మధ్య రైల్వే అధికారులు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు.

సమావేశంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజరుకుమార్ శ్రీవాస్తవ, ఎంపీ కడియం కావ్య, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఆర్‌అండ్‌బీ

- మిగతా 2లో..



## ఇజ్రాయిల్‌తో

# సంబంధాలొద్దు

- ప్రపంచ దేశాలకు 140మంది ప్రముఖ ఆర్థికవేత్తల లేఖ

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం, సెప్టెంబర్ 11

ఇజ్రాయిల్ గాజాలో 'ఆకలిని ఆయుధంగా' వినియోగించడాన్ని ఖండిస్తూ 140మంది ప్రముఖ అంతర్జాతీయ ఆర్థిక వేత్తలు ఒక ప్రకటన విడుదల చేశారు. 'ఆకలిని తీవ్రతరం చేసే ఏ విధానాన్ని అయినా' తక్షణమే నిలిపివేయాలని అంతర్జాతీయ సమాజాన్ని, అమెరికా ప్రభుత్వాన్ని వారు కోరారు. ఇజ్రాయిల్‌తో ఆర్థిక, సాంస్కృతిక, క్రీడా సంబంధాలను బహిష్కరించాలంటూ ప్రపంచ దేశాలను కోరారు. ఈ మేరకు ప్రముఖ ప్రొఫెసర్లు, పరిశోధకులు మరియు ఇతర విద్యావేత్తలు సహా 140మంది ఆర్థిక వేత్తలు బుధవారం విడుదల చేసిన సంయుక్త ప్రకటనపై సంతకాలు చేశారు. "ఆక్రమణలు, మారణహోమానికి నిధులు సమకూర్చే ఆర్థిక వ్యవస్థ" నుండి

- మిగతా 2లో..



## త్వరలో

# విస్ఫోటనం సృష్టిస్తాం

- అందుకు తగిన ఆధారాలు ఇవ్వబోతున్నాం
- ఓట్ల చోరీపై రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు

రాయ్ బరేలీ - సూర్య వాస్తవం, సెప్టెంబర్ 11

ఓట్ల చోరీకి సంబంధించి త్వరలో విస్ఫోటనం సృష్టించే ఆధారాలను ఇవ్వబోతున్నానని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఓట్ల చోరీ విషయంలో శక్తిమంతమైన హైడ్రోజన్ బాంబు పేలుస్తామని ఇటీవల ఆయన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆయన తాజాగా లోక్‌సభ ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగిందంటూ


- మిగతా 2లో..

# సమర్థ నిర్వహణతో నీటి భద్రత

## - జలవనరులశాఖ సమీక్షలో సీఎం చంద్రబాబు

అమరావతి - సూర్య వాస్తవం, సెప్టెంబర్ 11

రాష్ట్రంలో ఏ ప్రాంతంలోనూ నీటి ఎద్దడి రాకూడదని, అన్ని కాలాల్లోనూ జల వనరులు సమృద్ధిగా లభించేలా పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారులను ఆదేశించారు. జలవనరులశాఖపై గురువారం ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో ఆయన సమీక్ష నిర్వహించారు. ఒక ఏడాది వర్షాలు సరిగా లేకపోయినా ఎగువ రాష్ట్రాల నుండి జలాలు రాకున్నా ఎలాంటి ఇబ్బందీ లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గతేడాది ఇదే సమయంతో పోల్చుకుంటే ఈ ఏడాది వర్షపాతం తక్కువని, అయినప్పటికీ ఎక్కడా నీటి సమస్య ఉత్పన్నం కాలేదని అన్నారు. ఇది సమర్థ నీటి నిర్వహణతోనే సాధ్యమైందని చెప్పారు. సోమశిల, కండలేరు, బ్రహ్మంసాగర్ నింపే విషయంలో సమస్యలను పరిష్కరించాలని సిఎం సూచించారు. రాష్ట్రంలో రూ.6518 కోట్ల విలువైన ప్రాజెక్టులను సత్వరం పూర్తి చేయాలని ఆదేశించారు. దీనివల్ల 2,81,139 ఎకరాలకు కొత్తగా సాగునీరు ఇవ్వడంతోపాటు 3,38,326 ఎకరాలను స్థిరీకరించవచ్చని సిఎం చెప్పారు. హంద్రీనీవా పరిధిలో చెరువులను నింపితే 89,117 ఎకరాలకు



సాగునీరు అందించొచ్చని అన్నారు. జీఎన్ఎస్ఎస్ పూర్తి చేసి కడపకు నీరు తీసుకెళ్లేలా యుద్ధప్రాతిపదికనఉ పనులు చేయాలన్నారు. నిలిచిపోయిన చోట అవసరమైతే మరలా టెండర్లు పిలవాలని సూచించారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టును రెండేళ్లలో పూర్తి చేయాలన్నారు.

- మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి




## 12 జిల్లాలకు

# కొత్త కలెక్టర్లు

- ఐఏఎస్‌లను బదిలీ చేసిన ప్రభుత్వం

అమరావతి - సూర్య వాస్తవం, సెప్టెంబర్ 11

రాష్ట్రప్రభుత్వం 12 జిల్లాలకు కొత్త కలెక్టర్లను నియమించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ గురువారం ఉత్తర్వులు విడుదల చేశారు. ప్రకాశం జిల్లా కలెక్టర్‌గా పనిచేస్తున్న తమీన్ అన్సారియాను గుంటూరు జిల్లాకు, అనంతపురం జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్‌ను బాపట్ల జిల్లాకు, నెల్లూరు జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్‌ను అనంతపురం జిల్లాకు,పార్వతీపురం జిల్లా కలెక్టర్ ఎ శ్యామ్‌ప్రసాద్‌ను శ్రీ సత్యసాయి జిల్లాకు

- మిగతా 2లో..

## యెమెన్‌పై ఇజ్రాయిల్ దాడిలో
# పెరుగుతున్న మృతులు

(మొదటిపేజీ తరువాయి)

ఏకమవుతున్నాయి. దోహా దాడుల్లో మరణించిన ఆరుగురికి జరిగిన అంత్యక్రియలకు కతార్ అమీర్ హాజరయ్యారు. ప్రభుత్వ ప్రేరేపిత ఉగ్రవాదానికి పాల్పడినందుకు శిక్ష పడేలా ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహును న్యాయస్థానం ముందు నిలబెట్టాలని కతార్ ప్రధాని పిలుపునిచ్చారు. మరోవైపు గాజాను ఇజ్రాయిల్ బలగాలు దాడులతో హోరెత్తిస్తున్నాయి. గురువారంనాటి దాడుల్లో 32మంది మరణించారు. వీరిలో ఆహారం కోసం వెళ్లి మరణించిన వారు పదిమంది వున్నారు. ఇప్పటికే గాజా దక్షిణ ప్రాంతం కిక్కిరిసిపోయి వుండగా, 10లక్షలమందికి పైగా ప్రజలు గాజా నగరాన్ని వదిలి వెళ్లాలంటూ ఇజ్రాయిల్ బలవంతంగా వారిని వెళ్లగొట్టే ఆదేశాలు జారీ చేయడంపై మానవ హక్కుల సంఘాలు, మానవతా సాయమందించే సంస్థలు ఆందోళన వ్యక్తం చేశాయి.

**శాంతి యత్నాలకు దెబ్బే! : హమాస్**

దోహాపై దాడులను శాంతి యత్నాలకు విఘాతంగా హమాస్ అభివర్ణించింది. ఈ మేరకు హమాస్ ప్రతినిధి ఫవ్జి బర్హూమ్ టివిలో ఒక ప్రకటన చేశారు. దోహాలో చర్చలు జరుపుతున్న హమాస్ ప్రతినిధి బృందాన్ని హత్య చేయాలని ప్రయత్నించడం, పైగా విదేశాల్లోని హమాస్ నాయకత్వాన్ని లక్ష్యంగా చేసుకుంటామంటూ బెదిరించారంటే 23 మాసాలుగా యుద్ధం కొనసాగించినా ఇంకా వారనుకున్నది చేయడంలో ఇజ్రాయిల్ విఫలమైందని అర్ధమవుతోందని అన్నారు. కాల్పుల విరమణ ప్రతిపాదన గురించి చర్చిస్తుంటే హత్యాయత్నం చేశారని బర్హూమ్ విమర్శించారు. మొత్తంగా చర్చల ప్రక్రియపై ఇలా దాడి జరపడం నేరమని విమర్శించారు. కతార్ సార్వభౌమాధికారంపై, వారి భద్రతపై దాడి చేయడం కాదని, మొత్తంగా అరబ్ దేశాలు, ఇస్లామిక్ దేశాలపై బహిరంగ యుద్ధాన్ని ప్రకటించడమని వ్యాఖ్యానించారు. ఇజ్రాయిల్ చర్యలు ప్రాంతీయ, అంతర్జాతీయ భద్రతకు ముప్పుగా మారాయని ఆయన హెచ్చరించారు. ఈ నేరాలన్నింటికీ ఇజ్రాయిల్‌ను జవాబుదారీ చేయాలని ఆయన ప్రపంచ నేతలను కోరారు.

## తాత్కాలిక నాయకత్వంపై
# కొనసాగుతున్న అనిశ్చితి

(మొదటిపేజీ తరువాయి)

ప్రాతిపదికన ఆందోళనకారులు ఆమె పేరును పక్కకు పెట్టి కుల్మాన్ ఘీజింగ్ పేరును ప్రతిపాదించారని కాంతిపూర్ టివి పేర్కొంది. ఆందోళనకారుల్లోనే మరో వర్గం ఇంకా కర్కిని బలపరుస్తోంది. సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ కార్యదర్శి ఈ విషయం మీడియాకు తెలిపారు. మరోవైపు కర్కి కూడా చర్చల్లో పాల్గొంటున్నారు, నాయకత్వ బాధ్యతలు చేపట్టడానికి ఆమె సంసిద్ధంగా కూడా వున్నారని వార్తలు వెలువడుతున్నాయి. డిజిటల్ ప్లాట్‌ఫారమ్ డిస్కార్డ్ ద్వారా ఆన్‌లైన్ ఓటింగ్ నిర్వహించగా, మెజారిటీ ప్రజలు సుశీలా కర్కి వైపు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. తక్షణమే తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి పార్లమెంట్‌ను రద్దుచేయాలని ఖాట్మండు మేయర్ బాలేంద్ర షా అధ్యక్షుడికి విజ్ఞప్తి చేశారు.

**ఎవరీ కుల్మాన్ ఘీజింగ్?**

తాను రేస్‌లో లేనని ఖాట్మండు మేయర్ బాలేంద్ర షా స్పష్టం చేయడంతో తెరపైకి వచ్చిన మరో పేరు కుల్మాన్ ఘీజింగ్. నేపాల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ మాజీ మేనేజింగ్ డైరెక్టర్ అయిన ఘీజింగ్ ఈ ఏడాది మార్చిలో వివాదాస్పద రీతిలో పదవీచ్యుతుడయ్యారు. ఏళ్ల తరబడి నేపాల్‌లో కొనసాగిన విద్యుత్ సంక్షోభాన్ని పరిష్కరించినట్లు చెబుతున్నారు.

**శాంతియుతంగా సమస్యలను పరిష్కరించుకోవాలి**

ఆందోళనల నేపథ్యంలో ప్రధాని ఓలి రాజీనామాతో దేశంలో నెలకొన్న పరిస్థితులను చక్కబరచాలంటే చర్చలే శరణ్యమని ప్రధాన రాజకీయ పార్టీల నేతలు పేర్కొన్నారు. ఈ మేరకు చర్చల కోసం వారు పిలుపునిచ్చారు. ఈ మేరకు నేపాలీ కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ నేపాల్ (యునిఫైడ్ మార్క్సిస్ట్ %-% లెనినిస్ట్), సిపిఎన్ (మావోయిస్టు సెంటర్) నేతలు వేర్వేరుగా ప్రకటనలు చేశారు. రాజ్యాంగ చట్రపరిధిలో శాంతియుతంగా సంక్షోభాన్ని పరిష్కరించుకోవాల్సిన అవసరం వుందని వారు నొక్కి చెప్పారు. యువత చేసిన డిమాండ్లను రాజ్యాంగ మార్గాల ద్వారా పరిష్కరించాలని కోరారు. ఈ పరిస్థితుల్లో జెన్ జడ్ కార్యకర్తలు ఆర్మీ హెడ్‌క్వార్టర్స్ వద్దకు చేరుకున్నారు. ఆందోళనకారులతో చర్చలు జరిపేందుకు ఆర్మీ చీఫ్ జనరల్ అశోక్ సిగ్దల్‌కు అధికారమిచ్చారు.

**34కి పెరిగిన మృతులు**

నేపాల్ ఆందోళనల్లో మరణించిన వారి సంఖ్య 34కి చేరింది. భద్రతా సిబ్బందితో జైల్లో ఖైదీలు ఘర్షణలకు దిగగా ముగ్గురు మరణించారు. దీంతో మరణించిన ఖైదీల సంఖ్య ఎనిమిదికి చేరింది. దేశవ్యాప్తంగా 1368 మంది చికిత్స పొందుతున్నారని ఆరోగ్యశాఖ వర్గాలు తెలిపాయి. మరణించిన వారిలో 25మందిని గుర్తించినట్లు ఖాట్మండు పోస్ట్ పేర్కొంది. అంతర్జాతీయ ప్రోటోకాల్ మేరకు పోస్టుమార్టం నిర్వహించామని, వివరాలు వెల్లడించలేమని, మృతదేహాలను పరిరక్షించాల్సిందిగా కోరారని త్రిభువన్ యూనివర్శిటీ ఫోరెన్సిక్ మెడిసిన్ విభాగ అధికారులు తెలిపారు.

**పారిపోయిన 15వేల మంది ఖైదీలు**

నిరసనలు, అల్లర్లు చెలరేగిన ఆ రెండు రోజుల సమయంలో దేశవ్యాప్తంగా రెండు డజన్లకు పైగా జైళ్ల నుండి 15వేల మందికి పైగా ఖైదీలు పారిపోయారు. ఖాట్మండు లోయలోని మూడు జిల్లాల్లో నిషేధాజ్ఞలను సైన్యం పొడిగించింది. దేశంలో సాధారణ పరిస్థితులు నెలకొనడంపై ఆర్మీ దృష్టి పెట్టి అందుకు తగిన చర్యలు తీసుకుంటుండగా తాత్కాలిక ప్రభుత్వ నేతలపై అనేక వార్తలు చక్కర్లు కొడుతున్నాయి.

**నిరసనకారుల డిమాండ్ల పరిష్కారానికి కృషి : అధ్యక్షుడు రామ్‌చంద్ర పౌడల్**

ప్రతి ఒక్కరూ సంయమనం పాటించాలని నేపాల్ అధ్యక్షుడు రామ్‌చంద్ర పౌడల్ విజ్ఞప్తి చేశారు. రాజ్యాంగ పరిధిలోనే వుంటూ సాధ్యమైనంత త్వరగా నిరసనకారుల డిమాండ్లను పరిష్కరించేందుకు కృషి జరుగుతోందని చెప్పారు. జాతినుద్దేశించి ప్రసంగించాలంటూ అభ్యర్థనలు వస్తున్న తరుణంలో పౌడల్ గురువారం ఒక ప్రకటన చేశారు. ప్రస్తుత పరిస్థితులను చక్కదిద్దేందుకు చర్చలు, సంప్రదింపులు జరుపుతున్నానని చెప్పారు.

## భారత్, మారిషస్
# గమ్యం ఒకటే

(మొదటిపేజీ తరువాయి)

స్వేచ్ఛాయుత, బహిరంగ, సురక్షితమైన, స్థిరమైన, సంపన్నమైన హిందూ మహాసముద్రం భారత్, మారిషస్ రెండింటికీ ఉమ్మడి ప్రాధాన్యమని మోడీ పేర్కొన్నారు. భారత్ ఎల్లప్పుడూ వలసరాజ్యాల నిర్మూలనకు, మారిషస్ సార్వభౌమత్వాన్ని పూర్తిగా గుర్తించడానికి మద్దతు ఇచ్చిందని తెలిపారు.

**అత్యున్నత పురస్కారం అందుకున్న మోడీ**

రామ్‌గులాం ప్రస్తుతం భారత పర్యటనలో ఉన్నారు. సెప్టెంబర్ 9వ తేదీన విచ్చేసిన ఆయన, 16 వరకు భారత్‌లోనే ఉండనున్నారు. తన పదవీకాలంలో ఆయన భారత్‌కు రావడం ఇదే తొలిసారి.

## రైల్వే ప్రాజెక్టులకు
# సహకరిస్తాం

(మొదటిపేజీ తరువాయి)

ప్రత్యేక కార్యదర్శి వికాస్‌రాజ్, సీఎం ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు, ఆర్థిక శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. కొత్త రైల్వే ప్రాజెక్టులపై సంజరుకుమార్ శ్రీవాస్తవతో సీఎం చర్చించారు. భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా బందరు పోర్టు వరకు గ్రీన్ ఫీల్డ్ హైవేతో పాటు అనుసంధానంగా రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్ర పునర్విభజన చట్టంలోని హామీ ప్రకారం హైదరాబాద్ నుంచి అమరావతికి ర్యాపిడ్ రైల్ అండ్ రోడ్డు కనెక్టివిటీ ప్రాజెక్టును కేంద్రం అమలు చేయాల్సి ఉందని గుర్తుచేశారు. కొత్తగా ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా బందర్ వరకు 12 లైన్ల గ్రీన్‌ఫీల్డ్ హైవే ఏర్పాటు చేయాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశామనీ, అందుకు సంబంధించి 300 కిలోమీటర్ల అలైన్‌మెంట్ ప్రతిపాదనలను కూడా రాష్ట్ర ప్రభుత్వం తయారు చేసిందని వివరించారు. దానికి అనుగుణంగా రైల్వే లైన్ ఏర్పాటు చేయాలనీ, రైల్వే విభాగం పరిశీలనలో ఉన్న అలైన్‌మెంట్‌తో పాటు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చేసిన అలైన్‌మెంట్‌ను కూడా పరిశీలించి భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ముందుకెళ్లాలని సూచించారు.

హైవే వెంట రైలుమార్గం ఉండాలనీ, హైవేకు ఇరువైపులా కిలోమీటర్న్నర దూరం వరకు ఇండిస్ట్రీయల్ కారిడార్‌ను విస్తరించాలనే ప్రతిపాదనలు న్నాయని ప్రస్తావించారు. కొత్తగా అభివృద్ధి చేస్తున్న గ్రీన్‌ఫీల్డ్ హైవే ప్రతిపాదనలకు అనుగుణంగా హైదరాబాద్-చెన్నై, హైదరాబాద్-బెంగుళూరు హైస్పీడ్ రైలు ప్రాజెక్టుల సర్వే, అలైన్‌మెంట్ ప్రతిపాదనలను మరోసారి పరిశీలించాలని ముఖ్యమంత్రి రైల్వే అధికారులకు సూచించారు. హైదరాబాద్ చుట్టూ రీజనల్ రింగ్ రైల్ ఆవశ్యకతను సీఎం అధికారులకు వివరించారు. దాదాపు 362 కిలోమీటర్ల మేరకు రీజనల్ రింగ్ రోడ్డు వెంట రింగ్ రైలు ఏర్పాటు చేయటంతో హైదరాబాద్ మహానగరం భవిష్యత్తు స్వరూపం మారిపోతుంద న్నారు. వీలైనంత తొందరగా ఈ ప్రాజెక్టును చేపట్టేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని రైల్వే అధికారులకు సీఎం సూచించారు. తెలంగాణ ఇండిస్ట్రీయల్ సెక్టార్ కోసం ప్రత్యేక రైల్వే లైన్ ఉండేలా ఈ కనెక్టివిటీ ఉండాలని సీఎం అభిప్రాయపడ్డారు. వికారాబాద్- కృష్ణా కొత్త రైల్వే లైన్ పనులను వీలైనంత త్వరగా చేపట్టాలని సూచించారు. దీంతో పాటు గద్వాల-డోర్నకల్ రైల్వే లైన్ పనుల డీపీఆర్ పూర్తి చేసి వేగంగా చేపట్టాలని ఆదేశించారు. వరంగల్లోనూ రైల్వే లైన్లను అభివృద్ధి చేయాలనీ, భూపాలపల్లి నుంచి వరంగల్ కొత్త మార్గాన్ని పరిశీలించాలని సూచించారు. కాజీపేట జంక్షన్‌లో ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా హైదరాబాద్‌తో పాటు వరంగల్‌ను అభివృద్ధి చేయాలనీ, అందుకు అనుగుణంగా రైల్వే ప్రాజెక్టులను చేపట్టాలని రైల్వే అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

## త్వరలో
# విస్ఫోటనం సృష్టిస్తాం

(మొదటిపేజీ తరువాయి)

గురువారం మరోసారి పునరుద్ఘాటించారు. ఉత్తర ప్రదేశ్‌లోని లోక్ సభ నియోజక వర్గం రారు బరేలీలో పర్యటిస్తున్న రాహుల్ గాంధీ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. 'ఓట్ల దొంగతనం జరిగిందనేది వాస్తవం. మేం మీకు శక్తివంతమైన బాంబు పేలేలా ఉండే సాక్ష్యాలను ఇవ్వబోతున్నాం. 'ఓట్ చోర్- గద్దీ ఛోడ్' అనే నినాదం దేశవ్యాప్తంగా ప్రతిధ్వనిస్తోంది. ఓట్లను దొంగలించడం ద్వారానే ప్రభుత్వాలు ఏర్పడుతున్నాయి. అందుకు సంబంధించిన సాక్ష్యాలు ఉన్నాయని, వాటిని అందిస్తామని హామీ ఇస్తున్నాం.' అని రాహుల్ గాంధీ తెలిపారు.

# సమర్ధ నిర్వహణతో నీటి భద్రత

(మొదటిపేజీ తరువాయి)

వంశధార, నాగావళి, చంపావతి అనుసంధానం చేస్తూ ఈ ప్రాంతంలో అన్ని రిజర్వా యర్లు నింపడం ద్వారా ఉత్తరాంధ్రలో వాటర్ నెట్ వర్క్ ఏర్పాటు చేయాలన్నారు. దీనివల్ల ఉత్తరాంధ్ర నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం మేజర్, మీడియం, మైనర్ ప్రాజెక్టుల్లో మొత్తం 1,313 టిఎంసిల నీటిని నిల్వ చేసేందుకు వీలుండగా ఇప్పటి వరకూ 1,031 టిఎంసిలు నీరు ఉందని వివరించారు. రాష్ట్రంలో భారీ, మధ్య తరహా చిన్నతరహా ప్రాజెక్టుల్లో 79 శాతం నీరుందని, ఇందులో శ్రీశైలం సహా మేజర్ డ్యాముల్లో 89 శాతం మేర, మీడియం జలాశయాల్లో 57 శాతం, మైనర్ ప్రాజెక్టుల్లో 39 శాతం మేర నీటి నిల్వలు ఉన్నాయని వెల్లడించారు. అలాగే రాష్ట్రంలో 38457 చెరువులకుగాను 32642 చెరువులు ఇంకా పూర్తిగా నింపాల్సి ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

## 12 జిల్లాలకు
# కొత్త కలెక్టర్లు

(మొదటిపేజీ తరువాయి)

కలెక్టర్లుగా ప్రభుత్వం బదిలీ చేసింది. ఇంటర్మీడియట్ విద్య డైరెక్టర్‌గా పనిచేస్తున్న కృతికా శుక్లాను పల్నాడు జిల్లాకు,ఎపిపిఎస్‌సి కార్యదర్శిగా ఉన్న పి రాజాబాబును ప్రకాశం జిల్లాకు, సమచార, పౌరసంబంధాల శాఖ డైరెక్టర్‌గా పనిచేస్తున్న హిమాన్షు శుక్లాను నెల్లూరు జిల్లాకు, సిసిఎల్‌ఎ జాయింట్ సెక్రటరీగా పనిచేస్తున్న ఎన్ ప్రభాకర్ రెడ్డిని పార్వతీపురం మన్యం జిల్లాకు, ఎక్సైజ్ శాఖ డైరెక్టర్‌గా ఉన్న నిషాంత్ కుమార్‌ను అన్నమయ్య జిల్లాకు, సెకండరీ హెల్త్ డైరెక్టర్‌గా ఉన్న ఎ .సిరిని కర్నూలు జిల్లాకు,రీహెబిలిటేషన్ అండ్ సెటిలిమెంట్ కమిషనర్ ఎస్ రామసుందర్ రెడ్డిని విజయనగరం జిల్లాకు, ట్రాన్స్‌కో జెఎండి కీర్తి చేకూరిని తూర్పు గోదావరి జిల్లాకు కలెక్టర్లుగా నియమించింది. గుంటూరు, పల్నాడు, బాపట్ల, విజయనగరం, తూర్పు గోదావరి, సత్యసాయి, కర్నూలు, అన్నమయ్య పార్వతీపురం మన్యం జిల్లాల నుండి బదిలీలైన కలెక్టర్లకు ప్రభుత్వం పోస్టింగ్‌లు ఇవ్వలేదు. ఈ సందర్భంగా తన నివాసం నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ విజయాల్లో కలెక్టర్లే కీలకమని అన్నారు.

# ప్రయివేటు యూనివర్సిటీలకు ధీటుగా ఏఎన్‌యు

### - 49వ వ్యవస్థాపక దినోత్సవంలో వీసీ గంగాధరరరావు
### - స్వర్ణోత్సవం లోగో ఆవిష్కరణ - మాజీ వీసీలకు సత్కారం

**గుంటూరు - సూర్య వాస్తవం, సెప్టెంబర్ 11**



ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం (ఏఎన్‌యు) 49వ వ్యవస్థాపక దినోత్సవం గురువారం వేడుకగా జరిగింది. స్వర్ణోత్సవ లోగోను అతిథులు ఆవిష్కరించగా అనంతరం జరిగిన సభకు రెక్టార్ ప్రొఫెసర్ రత్నశీలామణి అధ్యక్షత వహించారు. వైస్ ఛాన్సలర్ కె గంగాధరరావు మాట్లాడుతూ 1976లో ఉమ్మడి రాష్ట్రంలో ఏర్పడిన మూడు వర్సిటీలైన శ్రీకృష్ణదేవరాయ, కాకతీయ, ఆచార్య నాగార్జున యూనివర్సిటీల్లో ఏఎన్‌యు ఎంతో ప్రగతిని సాధించిందని తెలిపారు. వర్సిటీకి వృత్తి విద్య కళాశాలలు ఆర్థిక స్థిరత్వం తెచ్చాయని, అమరావతి ప్రాంతంలోని ప్రయివేటు యూనివర్సిటీలకు దీటుగా ఏఎన్‌యును నిలబెట్టేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని, అధ్యాపక పోస్టుల భర్తీ కోసం ప్రభుత్వానికి లేఖ రాస్తామని అన్నారు. అమెరికా వంటి అగ్రదేశాల నుండి సవాళ్లను అధిగమించడానికి టెక్నాలజీ ఎంతో ఉపయోగపడిందని పేర్కన్నారు. రానున్న పదేళ్లలో అమెరికా, చైనాను మించి భారత్ ప్రగతి సాధించే అవకాశముందని, ఇందుకు విద్యార్థుల కృషి అవసరమని చెప్పారు. పోటీ ప్రపంచంలో రాణించాలంటే సాంకేతిక నైపుణ్యాలను పెంచుకోవాలని, ఆవిష్కరణలకు ప్రాధాన్యం ఇవ్వడం దేశ ప్రగతికి ప్రయోజనమని అన్నారు. పూర్వ విసిలు మాట్లాడుతూ ఏఎన్‌యు ప్రగతిలో ఎంతో మంది దాతలు, పూర్వ విద్యార్థుల కృషి ఉందని కొనియాడారు. విశ్వవిద్యాలయాల అభివృద్ధికి తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. వివిధ యూనివర్శిటీల్లో 60 శాతం నుంచి 75 శాతం వరకు పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వీటి భర్తీ కోసం మెగా డిఎస్సీ తరహాలో మెగా యూనివర్శిటీ రిక్రూట్‌మెంట్ చేపట్టాలని రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు విజ్ఞప్తి చేశారు. సభాధ్యక్షులు రత్నశీలామణి మాట్లాడుతూ ఏడాది కాలం పాటు స్వర్ణోత్సవాలు కొనసాగుతాయని ప్రకటించారు. స్వర్ణోత్సవాల లోగో ప్రత్యేకతను వివరించారు. ఈ సందర్భంగా మాజీ విసిలు తమ అనుభవాలను, సూచనలను పంచుకున్నారు. అనంతరం మాజీ విసిలతోపాటు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఉత్తమ అధ్యాపక అవార్డులు పొందిన వర్సిటీ ప్రొఫెసర్లను సత్కరించారు.

# 19న మెగా డీఎస్‌సీ అభినందన సభ

### - అదే రోజు అపాయింట్‌మెంట్ ఆర్డర్లు?

**గుంటూరు - సూర్య వాస్తవం, సెప్టెంబర్ 11**

మెగా డిఎస్‌సిలో ఉపాధ్యాయులుగా ఎంపిక అయిన అభ్యర్థులతో ఈ నెల 19న సిఎం చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సమక్షంలో ప్రభుత్వం అభినందన సభ జరగనుంది. ఈ మేరకు జిల్లా అధికారులకు గురువారం సమాచారం అందింది. ఈ నెల 19న వెలగపూడి సచివాలయం ప్రారగణం వెనుక భాగంలో ఈ సభ నిర్వహించనున్నారు. ప్రధానంగా డిఎస్‌సిలో ఎంపికైన 26 జిల్లాలకు చెందిన 16,374 మంది అభ్యర్థులతో పాటు ఒక్కొక్క అభ్యర్థికి తోడుగా వారి తల్లిదండ్రుల్లో ఒకరికి ఈ సభలో పాల్గొనేందుకు అవకాశం కల్పిస్తారని అధికార వర్గాలు తెలిపాయి. ఈ మేరకు ఏర్పాట్లు చేయాలని విద్యా శాఖ నుంచి జిల్లా అధికారులకు ఆదేశాలు అందాయి. మొత్తం 32 వేల మందితో ఈ సభ జరగనుంది. ఈ సభలో అపాయింట్‌మెంట్ ఆర్డర్లు ఇవ్వనున్నట్లు సమాచారం.

## ఇజ్రాయిల్‌తో
# సంబంధాలొద్దు

(మొదటిపేజీ తరువాయి)

వైదొలగాలని వారు పిలుపునిచ్చారు. గత రెండేళ్లుగా ప్రజల జీవితాలను, సమాజాన్ని, పాలస్తీనా భవిష్యత్తును తీవ్రంగా నాశనం చేసినందుకు ఇజ్రాయిల్ ప్రభుత్వాన్ని జవాబుదారీ చేయాలని అంతర్జాతీయ సమాజం, అమెరికా ప్రభుత్వాన్ని వారు ఆ ప్రకటనలో కోరారు. ఇదే విషయమై 23మంది ప్రముఖ ఆర్థిక వేత్తలు ఇటీవల ఇజ్రాయిల్ ప్రధానికి, నెసెట్‌కు లేఖ రాసిన సంగతి తెలిసిందే. గాజాలో శాశ్వతంగా కరువు నెలకొనేలా, అక్కడి ప్రజలను స్థానభ్రంశులను చేసే చర్య లను ఇజ్రాయిల్ కొనసాగిస్తోందని ఆ లేఖ పేర్కొంది. యుద్ధాన్ని తక్షణమే ముగించడమే ప్రస్తుతం అవసరమైన చర్య అని, అదే తర్వాతి చర్యలకు నాందీ ప్రస్తావన అవుతుందని ఆర్థికవేత్తలు స్పష్టం చేశారు. గాజాలో యుద్ధాన్ని ఆపాలంటూ తమ తమ దేశాల్లోని ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకు రావాలని, ఆ మేరకు డిమాండ్లు చేయాలని వారు పలువురు నేతలను, ఆర్థిక సంస్థలను కోరారు.

## సంపాదకీయం



# భారత్‌ను టార్గెట్ చేసి బాగుపడిన చరిత్ర

అతిగా ఆశపడే ఆడది.. అతిగా ఆవేశపడే మగాడు సుఖపడినట్లు చరిత్రలోనే లేదు.. ఇది ఓ సినిమా డైలాగ్. అయితే ఈ డైలాగ్ ఇప్పుడు భారత్‌తో కయ్యానికి కాలుదువ్విన దేశాలకు వర్తిస్తుంది. భారత్‌ను దెబ్బతీయాలని, డ్యామేజ్ చేయాలని చూసిన ఏదేశమూ బాగుపడలేదు. భారత్‌ను విమర్శించిన దేశాలు ఒక్కొక్కటిగా రాజకీయ, ఆర్థిక సంక్షోభాల్లో కూరుకుపోతున్నాయనే చర్చ ఇటీవల ఊపందుకుంది. మాల్దీవులు, బంగ్లాదేశ్, శ్రీలంక, పాకిస్తాన్, మయన్మార్, కెనడా, నేపాల్ వంటి దేశాలు వివిధ సమస్యలతో సతమతమవుతున్నాయి. ట్రంప్ వ్యవహారశైలి కారణంగా అమెరికా కూడా భారత్‌తో ఘర్షణ పడుతోందని, రాబోయే రోజుల్లో అది సంక్షోభంలోకి జారుకుంటుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దక్షిణాసియా దేశాలైన మాల్దీవులు, బంగ్లాదేశ్, శ్రీలంక, పాకిస్తాన్, నేపాల్, మయన్మార్‌లు ఇటీవలి కాలంలో రాజకీయ, ఆర్థిక అస్థిరతలతో సతమతమవుతున్నాయి. ఈ దేశాలు భారత్‌తో సంబంధాలలో ఒడిదొడుకులను ఎదుర్కొన్నాయి, కొన్ని సందర్భాల్లో భారత్‌పై విమర్శలు గుప్పించాయి. ఈ సంక్షోభాల వెనుక ఆయా దేశాల అంతర్గత రాజకీయాలు, ఆర్థిక సమస్యలు, విదేశీ శక్తుల ప్రభావం కీలక పాత్ర పోషిస్తున్నాయి. 2023లో అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు 'ఇండియా ఔట్' నినాదంతో ఎన్నికల్లో గెలిచారు. భారత సైనిక ఉనికిని తొలగించాలని డిమాండ్ చేసిన ఆయన, చైనాతో సంబంధాలను బలోపేతం చేశారు. అయితే, 2024లో ఆర్థిక సంక్షోభం, పర్యాటక రంగంపై ఆధారపడిన ఆర్థిక వ్యవస్థలో ఒడిదొడుకులు మాల్దీవులను కుదిపాయి. దీంతో ముయిజ్జు భారత్‌తో సంబంధాలను మెరుగుపరచడానికి ప్రయత్నించారు, కానీ దేశంలో రాజకీయ అస్థిరత కొనసాగుతోంది. 2024లో షేక్ హసీనా ప్రభుత్వం పతనం, విద్యార్థుల నిరసనలు బంగ్లాదేశ్‌ను రాజకీయ అనిశ్చితిలోకి నెట్టాయి. హసీనా భారత్‌తో సన్నిహిత సంబంధాలను కలిగి ఉండగా, ఆమె పతనం తర్వాత బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ), ఇతర ఇస్లామిస్ట్ సమూహాలు చైనా, పాకిస్తాన్‌లతో సంబంధాలను బలపరిచే ప్రయత్నం చేస్తున్నాయి.

ఈ మార్పు భారత్‌కు భద్రతా సవాళ్లను, మైనారిటీ హిందువులపై దాడుల ఆందోళనను తెచ్చిపెట్టింది. 2022లో ఆర్థిక సంక్షోభం శ్రీలంకను అతలాకుతలం చేసింది. గోటబాయ రాజపక్సే ప్రభుత్వం పతనం, అనుర కుమార దిస్సానాయకే నాయకత్వంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటైంది. శ్రీలంక చైనాకు రుణబాధ్యతలు ఎక్కువగా ఉండగా, భారత్ 4 బిలియన్ డాలర్ల సహాయంతో ఆదుకుంది. దిస్సానాయకే భారత్‌తో సహకారాన్ని కొనసాగిస్తూ, చైనాతో సమతుల్యతను కాపాడే ప్రయత్నం చేస్తున్నారు. దీర్ఘకాలంగా భారత్‌తో శత్రుత్వం కలిగిన పాకిస్తాన్ ఆర్థిక, రాజకీయ సంక్షోభాలతో సతమతమవుతోంది. 2022లో ఇమ్రాన్ ఖాన్ ప్రభుత్వం పతనం, ఆర్థిక అస్థిరత, ఉగ్రవాద బెడద పాకిస్తాన్‌ను బలహీనపరిచాయి. భారత్‌పై విమర్శలు, కాశ్మీర్ విషయంలో ఘర్షణాత్మక వైఖరి కొనసాగుతున్నప్పటికీ, షాంఘై సహకార సంస్థ సమావేశంలో భారత విదేశాంగ మంత్రి జైశంకర్ పాల్గొనడం, కర్తార్‌పూర్ కారిడార్ ఒప్పందం పునరుద్ధరణ వంటివి సంబంధాలలో కొంత మెరుగుదలకు సూచనలు. 2021లో సైనిక తిరుగుబాటు తర్వాత మయన్మార్ అంతర్యుద్ధంలో చిక్కుకుంది. దేశంలో 14% భూభాగం మాత్రమే జుంటా నియంత్రణలో ఉంది. ఈ అస్థిరత భారత్ ఈశాన్య సరిహద్దులలో ఉగ్రవాదం, మాదక ద్రవ్యాల రవాణా సమస్యలను తెచ్చిపెట్టింది. భారత్ మయన్మార్‌లోని తిరుగుబాటు గ్రూపులతో సంప్రదింపులు జరుపుతూ, దౌత్యపరమైన సమతుల్యతను కాపాడుతోంది. 2025లో సోషల్ మీడియా నిషేధం నేపథ్యంలో జెన్%-%జెడ్ నిరసనలు నేపాల్‌లో ప్రధాని కేపీ.శర్మ ఓలి రాజీనామాకు దారితీశాయి. ఓలి చైనాతో సంబంధాలను బలోపేతం చేస్తూ, బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ ఒప్పందాలపై సంతకం చేశారు, ఇది భారత్‌తో సంబంధాలలో ఒత్తిడిని తెచ్చింది. భారత్ ఈ పరిణామాలను దౌత్యపరంగా ఎదుర్కొంటూ, నేపాల్‌తో ఆర్థిక, సాంస్కృతిక సహకారాన్ని కొనసాగిస్తోంది. అమెరికా, భారత్‌తో సంబంధాలలో ఇటీవల కొన్ని ఒడిదొడుకులను ఎదుర్కొంటోంది. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ పాకిస్తాన్‌లోని నూర్‌ఖాన్ ఎయిర్‌బేస్‌పై దాడి చేయడం అమెరికా రహస్య సైనిక కార్యకలాపాలను బహిర్గతం చేసిందనే ఆరోపణలు ఉన్నాయి. దీని ప్రతీకారంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై 25% అదనపు సుంకాలను విధించారని, ఆర్థిక ఒత్తిడి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారని చర్చ జరుగుతోంది. అయితే, అమెరికా రాబోయే రోజుల్లో సంక్షోభంలోకి జారుకుంటుందనే వాదనకు స్పష్టమైన ఆధారాలు లేవు. అమెరికా ఆర్థిక వ్యవస్థ బలంగా ఉన్నప్పటికీ, భారత్‌తో వాణిజ్య ఉద్రిక్తతలు, దక్షిణాసియాలో చైనా ప్రభావం పెరుగుదల వంటి అంశాలు దాని విదేశాంగ విధానంపై ఒత్తిడిని తెచ్చే అవకాశం ఉంది. భారత్ తన పొరుగు దేశాలతో 'నైబర్‌హుడ్ ఫస్ట్' విధానాన్ని కొనసాగిస్తోంది. బంగ్లాదేశ్‌కు 8 బిలియన్ డాలర్లు, శ్రీలంకకు 4 బిలియన్ డాలర్ల సహాయం, నేపాల్, మాల్దీవులతో ఆర్థిక, సాంస్కృతిక సహకారం ద్వారా భారత్ తన ప్రభావాన్ని కాపాడుకుంటోంది. చైనా బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ ద్వారా ఈ దేశాల్లో పెట్టుబడులను పెంచుతుండగా, భారత్ బిమ్‌స్టెక్, బీబీఐఎన్ వంటి సబ్%-%రీజినల్ సహకార వేదికల ద్వారా చైనా ప్రభావాన్ని సమతుల్యం చేస్తోంది. అమెరికాతో సంబంధాలను దృష్టిలో ఉంచుకుని, భారత్ క్వాడ్ (అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా) వంటి భాగస్వామ్యాల ద్వారా దక్షిణాసియాలో స్థిరత్వాన్ని పెంపొందించే ప్రయత్నం చేస్తోంది.

# కూటమి నేతల్లో ఆనందోత్సహాలు

## ఆయువుపట్టుపై టీడీపీ గురి




**అనంతపురం – సూర్య వాస్తవం**

రాయలసీమపైనే కూటమి ప్రభుత్వం ఎక్కువ ఫోకస్ పెట్టినట్లు కనిపిస్తుంది. సీమలో తమ పట్టును నిలుపుకోవాలన్న ప్రయత్నం కనపడుతుంది. మొన్నటి ఎన్నికల్లో రాయలసీమలో కూటమి సక్సెస్ అయ్యింది. వచ్చే ఎన్నికల వరకు దానిని నిలుపుకోవాలని చూస్తోంది కూటమి. అందుకే ప్రతి కార్యక్రమం ఇకనుంచి రాయలసీమ నుంచి ప్రారంభించాలని నిర్ణయించింది. టిడిపి తో పాటు జనసేన, బిజెపి సైతం రాయలసీమ పైనే ఫోకస్ పెట్టాలని స్ట్రాంగ్ గా డిసైడ్ అయ్యాయి. తద్వారా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అస్థిరపరిచి.. ఓటు బ్యాంకు ను మూడు పార్టీలు పొంది.. కూటమి ద్వారా లబ్ధి పొందాలన్నది ప్లాన్ గా తెలుస్తోంది. అందుకే ఈరోజు 'సూపర్ సిక్స్- సూపర్ హిట్' సభను అనంతపురంలో ఏర్పాటు ఏర్పాటు చేసినట్లు స్పష్టమవుతోంది. రాయలసీమలో 52 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. అటువంటి చోట మొన్నటి ఎన్నికల్లో 45 స్థానాలను సాధించింది కూటమి. టిడిపికి 41, బిజెపికి నాలుగు, జనసేనకు ఒక స్థానం వచ్చింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేవలం ఏడు స్థానాలకు మాత్రమే పరిమితం అయింది. వచ్చే ఎన్నికల్లో కూడా ఆ 45 సీట్లను గెలుచుకోవడమే లక్ష్యంగా.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పుంజుకోనివ్వకుండా గట్టి వ్యూహంతో ముందుకు వెళ్తోంది కూటమి. వరుస కార్యక్రమాలతో పక్కా స్కెచ్ వేసుకుంటూ ముందుకు సాగుతోంది.

తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా కడపలో మహానాడు నిర్వహించింది. టిడిపి ఆవిర్భావం తర్వాత కడపలో మహానాడు ఎప్పుడు ఏర్పాటు చేయలేదు. అటువంటిది కూటమి గెలుపుతో ఊపు మీద ఉన్న టిడిపి మొన్న వేసవిలో మహానాడు నిర్వహించి సత్తా చాటింది. తరువాత పట్టుబట్టి మరి జగన్ సొంత అసెంబ్లీ నియోజకవర్గంలోని పులివెందుల, తరువాత ఒంటిమిట్ట జడ్పిటిసి సీట్లలో గెలిచి చూపించింది. ఇక పవన్ సైతం వరుసగా రాయలసీమలోనే టూర్లు ప్లాన్ చేస్తున్నారు. చివరికి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎంపికైన మాధవ్ సైతం ప్రతి కార్యక్రమం రాయలసీమ నుండే మొదలు పెడుతున్నారు. వైసిపి ఓటు బ్యాంకు పై గురి పెట్టారని స్పష్టమవుతోంది.సీఎం చంద్రబాబు బహు వ్యూహంతో ముందుకు సాగుతున్నారు రాయలసీమ విషయంలో. ఒకవైపు పార్టీ పరంగా కార్యక్రమాలు చేపడుతూనే.. ప్రభుత్వపరంగా సీమలో ప్రాజెక్టులు, అభివృద్ధి పనులు చేపట్టాలని చూస్తున్నారు. నామినేటెడ్ పదవుల్లో సైతం రాయలసీమకు 30 శాతం కేటాయించారు. హింద్రీ నీవా ద్వారా కుప్పంకు నీళ్లు తెప్పించారు. కడపలో ఉక్కు ప్రాజెక్టు పనులను ప్రారంభించారు. రాయలసీమలో ఎక్స్ప్రెస్ హైవేల నిర్మాణ పనులను వేగవంతం చేశారు. అమరావతి రాజధాని తో పాటు పోలవరం ను పూర్తిచేసే పనిలో పడ్డారు. అన్నింటికీ మించి రాయలసీమలో అభివృద్ధి జాడలు చూపించాలని చూస్తు న్నారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు కృత నిశ్చయంతో ఉన్నారురా యలసీమలోని నాలుగు ఉమ్మడి జిల్లాలైన చిత్తూరు, కడప, కర్నూలు, అనంతపురం జిల్లాల్లో వైసీపీకి గతంలో పట్టు ఉండేది. 2019 ఎన్నికల్లో కేవలం ఈ నాలుగు జిల్లాల్లో టీడీపీ మూడు స్థానాలను మాత్రమే గెలుచుకోగలిగింది.. అయితే 2024 లో జరిగిన ఎన్నికల్లో రాయలసీమలో సీన్ రివర్స్ అయింది. రాయలసీమలోని నాలుగు జిల్లాల్లో వైసీపీకి ఐదు స్థానాలు వచ్చేసరికి గగనమయింది. చిత్తూరు జిల్లాలో రెండు, కడప జిల్లాలో మూడు స్థానాలను మాత్రమే గెలుచుకోగలిగింది. కర్నూలు, అనంతపురం జిల్లాల్లో జీరో స్థానాలకు మాత్రమే పరిమితమయింది. జగన్ సొంత జిల్లా కడపలో పది స్థానాలు ఉంటే అందులో ఏడు స్థానాల్లో కూటమి గెలుచుకో గలిగింది. రెడ్డి సామాజికవర్గం ప్రాబల్యం, ఆధిపత్యం ఉన్న చోట కూటమి పార్టీలు జెండాను ఎగురవేయ గలిగాయి. అయితే ఇదే పట్టును కొనసాగించాలని కూటమి ప్రభుత్వం భావి స్తుంది. అందుకే తరచూ రాయలసీమ జిల్లాల్లో ఇటు చంద్రబాబు నాయుడు, అటు నారా లోకేశ్ లు పర్యటిస్తూ పార్టీ క్యాడర్ లోనూ, నేతల్లోనూ జోష్ తెప్పిస్తున్నారు.. మరొకవైపు కూటమి పార్టీలకి కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర జిల్లాల్లో మొదటి నుంచి గట్టి పట్టు ఉండటంతో పాటు వైసీపీకి తగిన బలం లేదని భావిస్తున్న కూటమినేతలు రాయలసీమలో వైసీపీ పుంజుకునే అవకాశముందని భావించి ఎక్కువగా ఆ జిల్లాల్లోనే పర్యటిస్తున్నారు.

తిరుపతి, కర్నూలు, నంద్యాల, కడప జిల్లాల్లో తరచూ పవన్ కల్యాణ్ తో పాటు బీజేపీ అధ్యక్షుడు మాధవ్ కూడా పర్యటిస్తున్నారు. ఇప్పుడు ఈరోజు భారీ బహిరంగ సభ పేరుతో రాయలసీమను టార్గెట్ చేస్తూ సభను ఏర్పాటు చేసింది. ఈ సభకు రెండు లక్షల మందిని జనాన్ని సమీకరించారు. ఈ సభకు మూడు పార్టీల అగ్రనేతలు హాజరై తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏమేం అభివృద్ధి పనులు చేశామో.. ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేసిన విధానాన్ని వివరించి ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు.



# అసెంబ్లీకి రండి తేల్చుకుందాం...

**విజయవాడ – సూర్య వాస్తవం**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు కౌంటర్ ఇచ్చారు. అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్ - సూపర్ హిట్ సభలో ఆయన మాట్లాడారు. మెడికల్ కళాశాల అంటే తెలియని నాయకులు కూడా వాటి గురించి మాట్లాడుతున్నాడని జగన్ పై అన్నారు. దమ్ముంటే అసెంబ్లీకి రావాలని చంద్రబాబు నాయుడు సవాల్ విసిరారు. బయట కూర్చుని రప్పా రప్పా అంటూ సరిపోదంటూ ఆయన హెచ్చరించారు. అసెంబ్లీలో మెడికల్ కళాశాలల అంశంపై చర్చకు రావాలని సవాల్ విసిరారు.భూమి ఇవ్వగానే అది మెడికల్ కాలేజీ అయిపోదని, 17 మెడికల్ కాలేజీలు ఉంటే.. ఒక్కటే పూర్తయ్యిందని చంద్రబాబు అన్నారు. గత పాలకులు మెడికల్ కాలేజీలకు పునాదులేసి వదిలేశారన్న ఆయన అందుకే తమ హయాంలో పీపీపీ విధానం తీసుకొచ్చామని తెలిపారు.

మెడికల్ కాలేజీలపై అసెంబ్లీలో చర్చకు రావాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన ఘనత తమదేనని చంద్రబాబు చెప్పారు. వైసీపీ ఉనికి కోల్పోతోందన్న చంద్రబాబు వైసీపీ ఆఫీసులు మూసేసి సోషల్ మీడియా ప్రచారం చేస్తోందని తెలిపారు. ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సింది ప్రజలు..తాము కాదని అన్నారు.వైసీపీ నేతలకు అసెంబ్లీకి వచ్చి చర్చించే దమ్ముందా అని సవాల్ విసిరారు. అసెంబ్లీకిరాకుండా రప్పారప్పా అంటూ రంకెలేస్తున్నారన్నారు.

ఇక్కడ ఉన్నది సీబీఎన్, పవన్ కల్యాణ్ అని బెదిరింపులకు భయపడబోమని చంద్రబాబు అన్నారు. ఒంటిమిట్ట, పులివెందులలో ప్రజలు మీ బెండు తీశారన్న చంద్రబాబు నాయుడు హింసా రాజకీయాలకు పాల్పడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. సూపర్ సిక్స్- సూపర్ హిట్ విజయోవత్సవ సభకు అశేషంగా వచ్చిన తరలి వచ్చిన మూడు పార్టీల శ్రేణులకు, ప్రజలకు, మహిళలకు ధన్య వాదాలు తెలిపారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయ్యేం దుకు అండగా నిలిచిన అన్నదాతకు, స్త్రీశక్తులకు, యువకిషోరాలకు వందనం అన్న చంద్రబాబు ఈ సభ



రాజకీయాల కోసం, ఎన్నికల కోసం ఓట్ల కోసం కాదు. 15 నెలల పాలనలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని చెప్పడానికే ఈ సభ అని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలను- సూపర్ హిట్ చేశారని చెప్పడానికే ఈ విజయోత్సవ సభ నిర్వహించా మని చెప్పారు

### జనంలోనే తేల్చుకుంటామంటున్న జగన్

వైసీపీ అధినేత జగన్ ఈ నెల 18వ తేదీ నుంచి జరగనున్న ఆంధ్రప్రదేవ్ శాసనసభ సమావేశాలకు హాజరు అయ్యే అవకాశం కనిపించడం లేదు. ఆయన మీడియా సమావేశంలో చేసిన వ్యాఖ్యలు దీనికి అద్దం పడుతున్నాయి. అవసరమైతే తనపై అనర్హత వేటు వేసి పులివెందులకు ఉపఎన్నిక వచ్చినా పరవాలేదన్న ధోరణి ఆయనలో కనిపించింది. తాను మాత్రం ప్రతిపక్ష హోదా ఇవ్వకుంటే శాసనసభకు వచ్చినా ప్రయోజనం ఉండదని, ప్రజా సమస్యలపై ప్రస్తావించడానికి అవసరమైన తగిన సమయం తనకు దొరకదని కూడా ఆయన అన్నారు ప్రతిపక్ష నేత హోదా ఇస్తే ప్రజల సమస్యలపై శాసనసభలో ప్రస్తావించడానికి తగిన సమయం దొరుకుతుందని వైఎస్ జగన్ తెలిపారు. ప్రతిపక్ష హోదా ఇస్తే శాసనసభ పక్ష నేతకు సమానంగా సమయాన్ని ప్రతిపక్ష నేతకు స్పీకర్ సమయం ఇవ్వాల్సి వస్తుందని జగన్ అభిప్రాయ పడ్డారు. అందుకే తనకు ప్రతిపక్ష హోదా అడుగుతున్నప్పటికీ ఇవ్వకపోవడానికి అదే కారణమి అన్నారు. వైసీపీని ప్రతిపక్షంగా కూడా గుర్తించడం లేదన్నారు. ఒక్కొక్క ఎమ్మెల్యేకు ఐదు నిమిషాల సమయం మాత్రమే ఇస్తామని చెబుతున్నారని అన్నారు.. దీంతో వైఎస్ జగన్ రానున్న శాసనసభ సమావేశాలకు హాజరు అయ్యేందుకు సుముఖంగా లేరని అర్ధమవుతుంది.

ఆరోజుల్లో అసెంబ్లీకి చంద్రబాబు రాకపోయినా ఏం చేయలేరన్నారు. ఏం చేయదలచుకున్నా ఈ మూడేళ్లు మాత్రమే చేయగలగరని, తర్వాత మాత్రం ఏమి చేస్తారని ప్రశ్నించారు. తాను కూడా నేరుగా ప్రజాందోళనలో పాల్గొంటానని చెప్పారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత మెడికల్ కళాశాలలను ప్రయివేటీకరించకుండా ఆందోళనలకు దిగుతామని తెలిపారు. రాష్ట్ర శ్రేయస్సుకోరే అన్ని రాజకీయ పార్టీలు కలసి రావాలని జగన్ పిలుపు నివ్వడంతో ఇక జగన్ నేరుగా రంగంలోకి దిగుతానని, ఉప ఎన్నికలకు తాను భయపడే ప్రసక్తి లేదని చెప్పకనే చెప్పారు.

## జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మకు
# ఉద్యోగుల ఘన సన్మానం



**అనంతపురం - సూర్య వాస్తవం, సెప్టెంబర్ 11:** ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మకు జెడ్పీ ఉద్యోగులు గురువారం ఘనంగా సన్మానించారు. జెడ్పీ చైర్ పర్సన్ గా బోయ గిరిజమ్మ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ..సకాలంలో పదోన్నతులు కల్పిస్తూ..మరోవైపు కారుణ్య నియామకాలు చేపడుతూ ఉద్యోగుల పక్షపాతిగా గిరిజమ్మ నిలిచారని కొనియాడారు. గిరిజమ్మ చొరవను, తమ సంక్షేమానికి ఆమె చేస్తున్న కృషిని కొనియాడుతూ కృతజ్ఞతగా ఆమెను పూలమాలలు, శాలువాతో సన్మానించారు. సీఈఓ శివశంకర్, డిప్యూటీ సీఈఓ జీవీ సుబ్బయ్యను కూడా శాలువ కప్పి సన్మానించారు.

# అంటువ్యాధులు ప్రబలకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి

**- గొట్టుముక్కల గ్రామంలో పర్యటించిన ఆర్డీవో బాలకృష్ణ**





**విజయవాడ- సూర్య వాస్తవం, సెప్టెంబర్ 11 :** ప్రజలు అంట్లు వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నంది గామ ఆర్డిఓ బాలకృష్ణ సూచించారు. గురువారం కంచి కచర్ల మండలం గొట్టుముక్కల గ్రామంలో ఆర్డిఓ పర్యటించారు. గ్రామంలో పలు వీధుల్లో తిరుగుతూ గ్రామస్తుల ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు.ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో పారిశుధ్యం, శానిటేషన్ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామంలో అంటూ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకున్న విధానానికి హర్షం వ్యక్తం చేశారు. వాటర్ ట్యాంకులను ,అంగన్వాడి స్కూల్ లను పరిశీలించారు. ఈ పర్యవేక్షణలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గోగినేని అమర్నాథ్, ఇంచార్జ్ ఎం డి ఓ . ఆనంద కుమారి, ఎమ్మార్వో నరసింహారావు , గ్రామ కార్యదర్శి సిహెచ్ వనిత, వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో
# ఉచిత కంటి వైద్య శిబిరం

**- శ్రీ బావ సార క్షత్రియ కళ్యాణ మండపం**

**పామిడి -సూర్య వాస్తవం, సెప్టెంబర్ 11 :** పామిడిలో 14-09-25.ఆదివారం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బెంగుళూరు శంకర కంటి ఆసుపత్రి. వారు ఉచిత కంటి మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు లైన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్య క్షుడు, ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు, లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రఘువీర్ , లైన్స్ క్లబ్ సభ్యులు తెలిపారు. బెంగళూరు శంకర కంటి ఆసుపత్రి కంటి వైద్య నిపు ణులు కంటి చూపు మంద గించిన వారిని పరీక్షించి అవసరమైతే అన్ని రకాల కంటి ఆపరే షన్లకు ఉచితంగా ఆపరేషన్లు చేస్తారు .శంకర కంటి ఆసుపత్రి వారు ప్రత్యేక బస్సు ల్లో బెంగళూరుకు తీసుకెళ్లి ఆపరేషన్లు అనంతరం తిరిగి గమ్యస్థానాలకు చేరుస్తారనిలైన్స్ క్లబ్ సభ్యులు తెలియజేశారు కంటి వైద్య శిబిరానికి హాజరయ్యే వారు రెండు ఆధార్ కార్డు జిరాక్స్ రెండు పాస్పోర్ట్ సైజు ఫోటోలు తీసుకొని రావాలని తెలియజేశారు .ఉచిత కంటి మెగా వైద్య శిబిరాన్ని పామిడి మండల ప్రజలు మరియు పామిడి చుట్టూ ప్రక్కల ఉన్నటువంటి మండలాల ప్రజలు సద్వి్ని యోగం చేసుకోవాలని డాక్టర్ నల్లపాటి తిరుపత నాయుడు, రఘువీర్ కోరారు.





# డయేరియా కేసులపై అప్రమత్తంగా ఉన్నాం

- బాధితులకు మెరుగైన వైద్యం అందిస్తున్నాం
- డయేరియా వల్ల ప్రాణ నష్టం జరగలేదు
- ప్రజలు వదంతులు నమ్మవద్దు
- ముందుజాగ్రత్తగా ట్యాంకర్ల ద్వారా ఆర్ఆర్‌పేటలో తాగునీటి సరఫరా
- ఆర్ఆర్ పేటలో ఇంటింటి మెడికల్ సర్వే నిర్వహించాం
- ప్రత్యేక వైద్య శిబిరం ద్వారా, ఆసుపత్రిలో వైద్య సేవలు అందిస్తున్నాం
- రాష్ట్ర మునిసిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు పొంగూరు నారాయణ




**విజయవాడ-సూర్యవాస్తవం, సెప్టెంబర్ 11:** విజయ వాడలోని న్యూ రాజరాజేశ్వరిపేటలో డయేరియా కేసులపై పూర్తి అప్రమత్తంగా ఉన్నామని.. బాధితులకు మెరుగైన వైద్యం అందిస్తున్నామని, డయేరియా కారణంగా ప్రాణ నష్టం జరగలేదని, వదంతులు నమ్మవద్దని రాష్ట్ర మునిసిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు.గురువారం మంత్రి పొంగూరు నారాయణ న్యూ రాజరాజేశ్వరిపేటలో పర్యటించి, డయేరియా ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితులను పరిశీ లించారు. అనంతరం కలెక్టరేట్‌లోని కమాండ్ కంట్రోల్ కేంద్రం (సీసీసీ)లో మంత్రి నారాయణ,జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ, పురపాలక శాఖ సంచాలకులు పి.సంపత్ కుమార్, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్రతో కలిసి వైద్య ఆరోగ్య శాఖ, మునిసిపల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. డయేరియా ప్రబలకుండా ఇప్పటికే తీసుకున్న చర్యలపై చర్చించారు. క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ రాజరాజేశ్వరిపేటలో ముందుజాగ్రత్తగా కుళాయి నీటి సరఫరా ఆపేసి ట్యాంకర్ల ద్వారా, వివిధ మార్గాల ద్వారా తాగునీటిని సరఫరా చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వహించడం జరిగిందని.. కాచి వడపోసిన నీటిని తాగడం వంటి జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించినట్లు వెల్లడించారు. ప్రత్యేక వైద్య శిబిరం, న్యూ జీజీహెచ్‌లో బాధితులకు వైద్యం అందిస్తున్నామన్నారు. ఇప్పటికే ఒకసారి నీటి నమూనాలను పరీక్షించడం జరిగిందని లోపాలు కనిపించలేదని, మరిన్ని పరీక్షలు నిర్వహించడం ద్వారా సమస్యకు అసలు కారణాలను విశ్లేషించే పనిలో ఉన్నట్లు పేర్కొన్నారు. 91549 70454తో కంట్రోల్ రూమ్: కలెక్టర్ జి.లక్ష్మీశ డయేరియా కేసుల నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్‌లో 91549 70454తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. పరిస్థితి చక్కదిద్దేందుకు, సమన్వయానికి రెవెన్యూ, వివిధ శాఖల జిల్లా అధికారులతో ప్రత్యేక బృందాలు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నట్లు వెల్లడించారు.

బాధితుల ఆరోగ్యం నిలకడగా ఉందని.. డయేరియా మరణాలు సంభవించినట్లు వస్తున్న వార్తల్లో నిజంలేదని స్పష్టం చేశారు. ప్రత్యేక బృందాలతో తాగునీటి సరఫరా పైపులైన్ల వ్యవస్థలను క్షుణ్నంగా పరిశీలిస్తున్నామని తెలిపారు. కేర్ అండ్ షేర్ స్కూల్లోని మెడికల్ క్యాంపు అత్యంత సమర్థవంతంగా సేవలందించేలా ఏర్పాట్లు చేశామన్నారు. ర్యాపిడ్ రెస్పాన్స్ బృందాలను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పారిశుద్ధ్య చర్యలను కూడా విస్తృతం చేశామని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.సమావేశంలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం తదితరులు పాల్గొన్నారు.

# సంకల్పంపై విద్యార్థులకు అవగాహన






**గుంతకల్ -సూర్య వాస్తవం,సెప్టెంబర్ 11:** పట్టణంలోనే రైల్వే ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో విద్యార్థులు, ఉపాధ్యా యులకు సంబంధించిన హక్కులు , చట్టాలపై అవగాహన సదస్సు గురువారం జరిగింది. జిల్లా మహిళా శిశు సంక్షేమ, సాధికారత అధికారిని ఎం. నాగమణి జిల్లామిషన్ కో-ఆర్డినేటర్ బి. ఎన్. శ్రీదేవి ఆదే శాల మేరకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో జిల్లా బాలల పరిరక్షణ సమితి నుండి ప్రొటెక్షన్ ఆఫీసర్ వెంకటేశ్వరి మాట్లా డుతూ... పిల్లలకు గల హక్కులను తెలియజేస్తూ, రాష్ట్ర మంతా యువ, సఖి గ్రూపులు ప్రతి స్కూల్‌లో ఏర్పాటు చేయడమైనది అని ఈ గ్రూపులు వారికి పిల్లలకు సంబ ంధించిన అన్ని చట్టాల పైన అవగాహన కల్పించడమే దీని ముఖ్య ఉద్దేశమని తెలిపారు. అదే విధంగా సఖి యువ గ్రూపుల నందు ట్రైనింగ్ అయినటువంటి పిల్లలు మిగతా పిల్లలందరికీ బాలలకు సంబంధించిన చట్టాలు , హక్కుల గురించి అవగాహన కల్పించ వలసినదిగా తెలిపారు. డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వేణుగోపాల్ మాట్లాడుతూ పిసిపి ఏంటి చట్టం పై అవగాహన కల్పిస్తూ ఆడపిల్లల పుట్టుకకు సంరక్షణ కల్పిస్తూ లింగ వివక్ష తను రూపం మాప డానికి సహాయపడుతుందని, ఈ చట్టం ద్వారా సమాజంలో ఆడపిల్లల ప్రాధాన్యత కల్పిస్తుంది అని , రుణ హత్యలను నివారించడంలో కీలక పాత్ర పోషిస్తుందని, మహిళా సంక్షేమంతో పాటు సమతుల్యానికి ప్రోత్స హిస్తుందని, లింగ నిర్ధారణకు పాల్పడిన లేదా ఎంపికకు సహాయపడిన వైద్యులు, సెంటర్ యజమానులకు లేదా ఇతరులకు కఠినమైన జైలు శిక్ష , జరిమానా విదిస్తారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సఖి సెంటర్ నుండి శ్రీకాళ , మంజుల, గృహ హింస నిరోధక విభాగం నుండి ఉమాదేవి పి పి యూనిట్ డాక్టర్ గంగాధర్, డాక్టర్ అరుణ, ఇందులో చైల్డ్ మ్యారేజెస్, పిల్లహక్కులు, చైల్డ్ లేబర్, అన్ని హెల్ప్ లైన్ నైబర్స్, జెండర్ సెన్సటైజేషన్ గురించి తెలియచేయడం జరిగింది. చైల్డ్ లైన్ సిబ్బంది ఇర్ఫాన్ స్కూల్ ప్రిన్సిపల్ మధుసూదన్ రావు , శేఖర్ బాబు స్కూల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొనడం జరిగినది.

# కనకదాసు విగ్రహాన్ని ధ్వంసం చేస్తే సహించం

**- ఈ దాడి మా జాతికే అవమానం**

**-విగ్రహ ధ్వంసంపై మండిపడ్డ కురవ సంఘం నాయకులు**



**ఆదోని - సూర్య వాస్తవం, సెప్టెంబర్ 12:** ఆలూరు నియోజకవర్గం లో మనేకృతి గ్రామంలో నిన్న రాత్రి కనకదాసు విగ్రహంపై ధ్వంసం చేసిన అకంతుకులను పోలీసులు వెంటనే గుర్తించి అరెస్టు చేయాలని రాష్ట్ర టీడీపీ బీసీ కురువ సాధికారిత కమిటీ డైరెక్టర్, ఆదోని కురవ సంఘం మండల అధ్యక్షులు చాగి.మల్లికార్జునరెడ్డి, కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు మల్లికార్జున కురువ సంఘం జిల్లా కార్యాలయంలో మాట్లాడుతూ ఈ విగ్రహం చేయడం మా జాతికే అవమానం అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా భక్త కనకదాసుకు ఒక ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. అలాంటి కుల దైవం అయినటువంటి కనకదాసు విగ్రహ ధ్వంసాన్ని మీము అభిమానించే ఎన్టీఆర్ విగ్రహాన్ని ధ్వంసం చేసినట్లుగా భావిస్తున్నామన్నారు. విగ్రహాన్ని మా కుల దైవమైనటువంటి కనకదాసు విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను, వెంటనే పోలీసులు గుర్తించి అలాంటివారిని తక్షణమే చర్యలు తీసుకొని శిక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గ్రహదంశం చేసిన వాళ్ళనీ శిక్షించడమే కాక, వారిచే ఆ స్థానంలోనూతన విగ్రహాన్ని చేపట్టేలా చేరలు తీసుకోవాలని చెప్పి డిఎస్పి వెంకటరమణ, కోరడం జరిగింది. కార్యక్రమంలో కురువ సంఘం కులస్తులు జిల్లా నాయకులు మండల డివిజన్ గ్రామస్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో
# సంకల్ప అవగాహన సదస్సు






**విజయవాడ -సూర్య వాస్తవం, సెప్టెంబర్ 11:** నందిగామ మండల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో బుధవారం సంకల్ప అవగాహన సదస్సు నిర్వహించారు. పాఠశాల విద్యార్థినిలు అంగనవాడి టీచర్లకు సిడిపిఓ లక్ష్మీ భార్గవి పరిపూర్ణ ఆరోగ్యానికి పౌష్టికాహారం ప్రాముఖ్యత, రుతిక్రమ సమస్యల నివారణ, పిల్లలకు పౌష్టికాహార లోపాలు లేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తెలిపారు.విజయ వాహిని ఫౌండేషన్, టాటా ట్రస్టు డాక్టర్ భార్గవి మాట్లాడుతూ కిశోర బాలికలకు సమాజంలో జరుగుతున్న సాంఘిక దురాచారాలపై వెళ్లకుండా ఎలాంటి ఆకర్షణకు లోను కాకుండా జీవితంలో ఆడపిల్లలు ఆర్థికంగా స్థిరంగా బలపడాలని తెలిపారు, వారికి ఆత్మరక్షణ శరీర రక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. ఈ సదస్సులో సూపర్వైజర్లు వెంకట్ రావమ్మ కరుణకుమారి తారాబి శ్రీదేవి శ్రీలత, హర్షిత్, కరీమా ప్రభావతి శారద ట్రస్టు సూపర్వైజర్ భాగ్యలక్ష్మి అంగనవాడి టీచర్లు పాల్గొన్నారు.

# లక్కిరెడ్డిపల్లె మార్కెట్ యార్డు చైర్మన్‌గా డాక్టర్ షఫీ నాయక్ ప్రమాణస్వీకారం



**లక్కిరెడ్డిపల్లి -సూర్య వాస్తవం ,సెప్టెంబర్ 11 :** లక్కిరెడ్డిపల్లె మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా ఎస్ఎండి షఫీ నాయక్ గురువారం రాయచోటి మార్కెట్ యార్డులో మంత్రులు సత్య కుమార్,మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అధ్యక్షతన ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా లక్కిరెడ్డిపల్లి మార్కెట్ యార్డ్ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని అంతే కాకుండా లక్కిరెడ్డిపల్లె మార్కెట్ యార్డును అభివృద్ధి బాటలో నడిపించి యార్డు నందు ప్రతి వారం పశువులు, కూరగాయల సంత ఏర్పాటు చేసి మార్కెట్ యార్డ్ అభివృద్ధికి తోడ్పడుతామన్నారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డు చైర్మన్ గా ఎంపిక చేసిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆయన సోదరుడు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి కి షఫీ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. మొదటి నుంచి తెలుగుదేశం పార్టీలో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జ్ యనమల మదన్మోహన్, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెలిగల్లు ప్రాజెక్టు పైపులైన్ ద్వారా తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి

## - సీపీఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు



**లక్కిరెడ్డిపల్లి -సూర్య వాస్తవం ,సెప్టెంబర్ 11 :** వెలిగల్లు ప్రాజెక్టు పైపులైన్ ద్వారా లక్కిరెడ్డిపల్లె టౌను పరిధిలో తాగునీటితో ఇబ్బంది పడుతున్న,అన్ని వార్డులకు మళ్ళించడమే శాశ్విత పరిష్కార మార్గమని, సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు అన్నారు.గురువారం 2,3 వార్డులలో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గత పదుల సంవత్సరాలుగా వెలిగల్లు ప్రాజెక్టు ద్వారా గాలివీడు,లక్కిరెడ్డిపల్లి, రామాపురం,మూడు మండలాల్లోని అన్ని గ్రామాలకు త్రాగునీరు తోపాటు 24 వేల ఎకరాలకు సాగునీరు ఇస్తామని గత ప్రభుత్వంలో పాలకులు తెలిపారని అనంతరం పట్టించుకోవడంలేదని వారు అన్నారు.గతంలో కూడా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో వెలిగల్లు ప్రాజెక్టు నుండి కడప కలెక్టర్ కార్యాలయం వరకు వెలిగల్లు ప్రాజెక్టు పైపులైన్ ద్వారా అన్ని గ్రామాలకు తాగునీరు అందించాలని పాదయాత్ర చేపట్టామన్నారు.ఇప్పటికే ఉన్న బోర్లలో భూగర్భ జలాలు అడుగంటిపోయి వెయ్యి అడుగుల లోపలికి బోరువేసిన నీటి జాడ లేదన్నారు.ఇప్పటికైనా వెలిగల్లు ప్రాజెక్టు ద్వారా అన్ని చెరువులకు నీటిని నింపి ఇప్పటికే నీటి ఎద్దడితో ఇబ్బంది పడుతున్న అన్ని గ్రామాలకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ లక్కిరెడ్డిపల్లి మండల కార్యదర్శి కే ఓబులేసు, సహాయ కార్యదర్శి వీరాంజనేయులు, పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం చేసిన ఎమ్మెల్యే

**పత్తికొండ టౌన్ -సూర్య వాస్తవం, సెప్టెంబర్ 11:** విద్యార్థుల సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర పోషిస్తున్నారని పత్తికొండ ఎమ్మెల్యే కే ఈ శ్యాం కుమార్ అన్నారు. పత్తికొండ మండల సమావేశ భవనంలో ఏర్పాటుచేసిన ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర, జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్న వినుత, కళ్యాణి, మారుతి, చంద్ర మోహన్ ఉపాధ్యాయులు, అధ్యాపకులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తల్లిదండ్రుల తర్వాత గురువులను పూజించే సంప్రదాయం అనాదిగా వస్తుందని, ఈ సంప్రదాయం తరతరాలకు వర్ధిల్లాలని ఎమ్మెల్యే అభిప్రాయ పడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. బడిఈడి పిల్లలందరికీ ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలనే అంశంలో కర్నూలు జిల్లాలో పత్తికొండ నియోజకవర్గం రాష్ట్రంలోనే ముందుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పాఠ్య పుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజనం, ఆన్‌లైన్ తరగతులు సద్వినియోగించుకోవాలని విద్యార్థులకు సూచించారు.



# యుటిఎఫ్ రణభేరిని విజయవంతం చేయండి

## - యుటిఎఫ్ జిల్లా కోశాధికారి శ్రీనివాసులు జిల్లా కార్యదర్శులు తాహిర్ వలి , వైవి సుబ్బారెడ్డి పిలుపు



**కదిరి– సూర్య వాస్తవం, సెప్టెంబర్ 11 :** రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధ్యాయులకు, సంబంధించిన ఆర్థిక, ఆర్థికేతర విద్యారంగా సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్లతో రాష్ట్రవ్యాప్తంగా యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఈ నెల 15 వ తేదీ నుండి 19 తేది వరకు నిర్వహించే రణభేరిని విజయవంతం చేయాలని జిల్లా కోశాధికారి శ్రీనివాసులు ,జిల్లా కార్యదర్శులు సి తాహెర్ వలి, వై వి సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం రోజున స్థానిక ఎం ఆర్ సి ప్రాంగణంలో జిల్లా నాయకులు సునీల్ కుమార్, పట్టణ అధ్యక్షుడు మధు సూదన్ ఆధ్వర్యంలో నందు రణభేరి గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 12వ పిఆర్సి కమిషన్ వేయాలని, 29%ఐ ఆర్ వెంటనే ప్రకటించాలనినూతన కూటమి ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడుస్తు న్నప్పటికీ ఒక్క డి.ఏ. కూడా ఇవ్వకపోగా వేలకోట్ల ఆర్థిక బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారో తెలియని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఇక విద్యాశాఖలో నిరంతరం "ఆన్లైన్ – అప్లోడింగ్" అంటూ బోధనేతర కార్యక్ర మాల తో ఉపాధ్యాయులను బోధనకు దూరం చేస్తున్నారని విమర్శించారు. విద్యాశక్తి కార్యక్రమాన్ని ఒకవైపు స్వచ్ఛందం అంటూనే మరోవైపు ఖచ్చితంగా కొనసాగించాలని ఉపాధ్యాయులను తీవ్ర ఒత్తిడికి గురి చేస్తున్నారన్నారు. పరీక్షల మూల్యాంకనాన్ని ఉపాధ్యాయులకే పరీక్షగా మార్చేశారని విమర్శించారు. ఉమ్మడి సర్వీసెస్ సమస్యను పరిష్కరించాలని బదిలీలు, ప్రమోషన్లు పూర్తయి మూడు నెలలు కావస్తున్నా ఉపాధ్యాయులు ఇంకా పాత స్థానాల్లోనే కొనసాగుతున్నారని, సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు రమేష్, ఖాజాపీర్, బ్రహ్మేంద్ర, నజీర్, సుధాకర్, రమణ నాయక్, మనోహర్, బాలాజీ నాయక్, ఇర్ఫాన్, భార్గవ్ , జబిఉల్లా, ఖాదర్ బాషా, ఫయాజ్ పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రులను గజమాలతో

# సత్కరించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి

## - తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గాజుల ఖాదర్బాషా



**అన్నమయ్య బ్యూరో -సూర్య వాస్తవం, సెప్టెంబర్ 11:**అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ రాయచోటి మాసాపేట నందు అట్టహాసంగా జరిగిన అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మన ప్రియతమ నాయకులు గౌరవ రాష్ట్ర రవాణా యువజన క్రీడా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని, గౌరవ ఆరోగ్యశాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్‌ని పెద్ద గజమాలతో ఘనంగా సత్కరించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్బాషా ఈ సందర్భంగా గాజుల ఖాదరబాషా మాట్లాడుతూ... అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ నందు ఎన్నడూ లేనివిధంగా రాయచోటి మార్కెట్ కమిటీ చైర్మన్ అనం పల్లి రాంప్రసాద్ రెడ్డి , లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ ఎస్ ఎం డి షఫీ నాయక్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం అట్టహాసంగా జరిగిందని పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు ప్రజలు హాజరయ్యారని తెలిపారు. గౌరవ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజా సేవే ముఖ్యమని ప్రజలకు సేవ చేయడమే నా భాగ్యమని నా రాజకీయ యాత్ర యొక్క ముఖ్య ఉద్దేశం ప్రజాసేవ అని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వెళుతున్నారని తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు .

ఆరోగ్యశాఖ మాత్యులు సత్య కుమార్ యాదవ్ , మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కృషితో రాయచోటికి 50 బెడ్స్ క్రిటికల్ కేర్ యూనిట్ బ్లాక్ శంకుస్థాపన చేయడము రాయచోటి వాసులు చేసుకున్న అదృష్టం అని తెలిపారు.

# వైయస్ జగన్ దమ్ముంటే శాసనసభకు రా : మాజీ మంత్రి




విజయవాడ, సూర్య వాస్తవం,సెప్టెంబర్ 11,:జగన్ మోహన్ రెడ్డి తన పాలనలో జరిగిన దుర్మార్గాలు బయట పడతాయనే భయమే అసెంబ్లీ రాకుండా పోవడానికి కారణమని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు విమర్శించారు. విజయవాడ రూరల్ గొల్లపూడి టిడిపి కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు."జగన్ రెడ్డి చేసిన అవినీతిని, వైద్య రంగంలో జరిగిన అవకతవకలను ప్రభుత్వం సభలో ప్రజల ముందు ఉంచబోతోంది. దమ్ము ధైర్యం ఉంటే జగన్ రెడ్డి సభకు రావాలి. ప్రెస్ క్లబ్‌కు వచ్చి మీడియా ఎదుట మాట్లాడాలి," అని ఉమా సవాల్ విసిరారు. గతంలో 1994లో కాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్ష హోదా లేకపోయినప్పటికీ సభకు హాజరయ్యామని గుర్తు చేశారు. ఇప్పుడు జగన్ మాత్రం ప్రతిపక్ష హోదా లేదని నెపం చెప్పుకుంటూ పారిపోతున్నాడన్నారు.చంద్రబాబు తీసుక వచ్చిన ప్రాజెక్ట్ "ఎయిమ్స్‌కు కూడా నిర్వహించ లేకపోయారు. రోజుకు నాలుగు నుంచి ఐదు వేల మంది ఓపి రోగులు వస్తుంటే, తాగునీళ్లు ఇవ్వడానికే జగన్ రెడ్డికి వీలుకాలేదని అని ధ్వజమెత్తారు.కన్వీనర్ కోటాలో 85 శాతం స్థానాలను 50 శాతానికి తగ్గించి, ఎన్నారై కోటాను 15 శాతం నుంచి 35 శాతానికి పెంచడం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు అన్యాయం చేశారని విమర్శించారు. ఇది వైద్య విద్యలో సమాన అవకాశాలకు తీవ్ర ఆటంకంగా మారిందని తెలిపారు..ఇటీవల జరిగిన ఒంటిమిట్ట ఉప ఎన్నికలో వైసీపీకి వచ్చిన ఘోర పరాజయం, పులివెందులలో డిపాజిట్ కోల్పోయిన పరిణామాలు జగన్‌ను అసెంబ్లీకి రానివ్వకుండా చేస్తున్నాయని ఉమా విమర్శించారు. ప్రజల విశ్వాసం కోల్పోయిన నేతగా జగన్ పేరుగాంచారని ఆరోపించారు. నాకు పత్రిక లేదు, చానెల్ లేదు అంటూ జగన్ మాట్లాడుతుండటం వింత. సాక్షి పత్రిక, టీవీ చానెల్‌లన్నీ అతని కుటుంబానివే. వాటి ద్వారా ప్రభుత్వం, కూటమిపై తప్పుడు ప్రచారం చేస్తున్నాడు," అని ఉమా వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన "సూపర్ సిక్స్" పథకాలకు ప్రజల నుంచి భారీ స్పందన వస్తుందని తెలిపారు. అనంతపురంలో జరిగిన సభకు ప్రజలు బ్రహ్మరథం పట్టారని తెలిపారు. ఈ విజయాన్ని తట్టుకోలేకనే జగన్ రెడ్డి నిరాధార ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.ఈ నెల 18 నుంచి ప్రారంభమయ్యే శాసనసభ సమావేశాల్లో రాష్ట్ర ప్రజల సమస్యలపై సమగ్ర చర్చ జరగబోతోందని, జగన్ రెడ్డి దాని నుంచి తప్పించుకోవడం దారుణమని దేవినేని ఉమా తీవ్రంగా విమర్శించారు.

# ఈ పాస్ నమోదును పూర్తి చేయండి : తహశీల్దార్

**గాండ్లపెంట– సూర్య వాస్తవం, సెప్టెంబర్ 11:** మండల వ్యాప్తంగా రేషన్ పొందుతున్న ప్రతి ఒక్క లబ్ధిదారుల నుంచి తప్పనిసరిగా ఈపాస్ నమోదు ప్రక్రియను పూర్తి చేయాల్సిందిగా తాహసిల్దార్ బాబురావు పేర్కొన్నారు. గురువారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన డీలర్ల సమావేశంలో తాహసిల్దార్ మాట్లాడుతూ... ముఖ్యంగా ప్రభుత్వం అక్టోబర్ నుంచి స్మార్ట్ రేషన్ కార్డులను జారీ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు చెప్పారు. కావున ప్రతి ఒక్క డీలరు ఈ నెలాఖరులో ఈపాస్ నమోదు ప్రక్రియను పూర్తి చేయాల్సిందిగా సూచించారు. అదేవిధంగా ప్రతి నెలా 26 నుంచి నెలాఖరులో 60 సంవత్సరాల పైబడిన వృద్ధులకు ఇంటింటికి వెళ్లి రేషన్ ఇవ్వాల్సిందిగా తెలియజేశారు. అదేవిధంగా మండల వ్యాప్తంగా డీలర్లకు ఒకరోజు ట్రైనింగ్ ట్రైనింగ్ ఇస్తారని తెలియజేశారు. అదేవిధంగా మండల వ్యాప్తంగా సచి వాలయం నుంచి రేషన్ షాపులకు ఒక అధికారి నిర్ణయిస్తారని తహసిల్దార్ బాబు రావు తెలుగు చేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సహాయకులు జాఫర్ వలి, మండలంలోని చౌక్ ధాన్యపు డిపో డీలర్లు డీలర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శివం రంగ ప్రసాద్, సంజీవరెడ్డి, లక్ష్మీపతి, కేశవరెడ్డి, మహమ్మద్ రఫీ, ముబారక్ డీలర్లు పాల్గొన్నారు.





## 916 కోట్లతో

# దగదర్తి విమానశ్రయానికి గ్రీన్ సిగ్నల్



**నెల్లూరు -సూర్య వాస్తవం:** కూటమి ప్రభుత్వం ఏపీలో విమానాశ్రయాల అభివృద్ధికి చర్యలు చేపట్టింది. పలు నగరాలకు ఎయిర్ పోర్ట్ కనెక్టివిటీతో తమ ప్రాంతం నుంచే విమాన ప్రయాణికులు రాకపోకలు పెరిగేలా చూస్తోంది. ఈ క్రమంలో నెల్లూరు జిల్లా దగదర్తిలో నిర్మించనున్న గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం మొదటి దశ పనులను రూ.916 కోట్ల వ్యయంతో చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రాజెక్టును (పబ్లిక్- ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్) మోడల్‌లో చేపట్టనున్నారు. రాష్ట్ర విమానాశ్రయాల అభివృద్ధి సంస్థ లిమిటెడ్ (ఏపీఏడీసీఎల్) దీనిని నిర్వహించనుంది. ప్రస్తుతం నిర్మాణ సంస్థ ఎంపిక కోసం ఏపీఏడీసీఎల్ అంతర్జాతీయ టెండర్‌ను ఆహ్వానించింది. అక్టోబర్ 10న ప్రీ-బిడ్ కాన్ఫరెన్స్ నిర్వహించనుండగా.. బిడ్లు దాఖలుకు నవంబర్ 3 వరకు అవకాశం ఇచ్చింది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో విమాన సేవలను అందుబాటులోకి తేవాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ విమానాశ్రయం నిర్మాణం చేపడుతోంది. పారిశ్రామిక, పర్యాటక కార్యకలాపాలు పెరుగుతున్నందున దగదర్తి విమానాశ్రయం నుంచి ప్రయాణికుల రాకపోకలతో పాటు సరుకు రవాణా విస్తృతంగా పెరుగుతాయని ఏపీఏడీసీఎల్ అంచనా వేసింది. నెల్లూరులోని దగదర్తి విమానాశ్రయం అందుబాటులోకి వస్తే కడప, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాలకు ప్రయోజనం కలుగుతుందని ఏపీఏడీసీఎల్ భావిస్తోంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి విమానాశ్రయ నిర్మాణ సంస్థతో ప్రభుత్వం 45 ఏళ్ల పాటు అమలులో ఉండే రాయితీ ఒప్పందాన్ని కుదుర్చుకోనుంది. ప్రతి 15 సంవత్సరాలను ఓ దశ కింద తీసుకుని.. దశల వారీగా ప్రణాళిక రూపొందించారు. మొదటి దశలో డిమాండ్ తక్కువగా ఉండగా, రెండో దశలో డిమాండ్ పెరిగి, మూడో దశలో గరిష్ట స్థాయికి చేరుతుందని ప్రభుత్వం అంచనా వేసింది. భవిష్యత్‌లో ప్రయాణికుల సంఖ్యతో పాటు కార్గో సేవలకు అనుగుణంగా చర్యలు



తీసుకుంటున్నారు. ప్రారంభ దశలో ఎయిర్‌బస్A-320/A-321 తరహా మీడియం సైజు విమానాలు నడిపాలని నిర్ణయించారు. ప్రస్తుతానికి దగదర్తి విమానాశ్రయంలో ఒకే ఒక రన్‌వే నిర్మిం చనున్నారు. దగదర్తిలో విమానాశ్రయం నిర్మాణానికి సంబంధించి అనుమతుల విషయంలో ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుంది. 2016లో అప్పటి టీడీపీ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ప్రతిపాదించడంతో పాటు 1,300 ఎకరాల భూమిని సేకరించింది. కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ నుంచి ప్రాథమిక అనుమతులు తీసుకుంది. అలాగే రక్షణ, హోంశాఖల అనుమతుల కోసం దరఖాస్తు చేసింది. 2017లోనే పర్యావరణ, అటవీ అనుమతులు లభించాయి.

టర్బో కన్సార్షియం ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు నిర్మాణ బాధ్యత అప్పగించగా, 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చాక ఆ సంస్థ ఒప్పందం నుంచి తప్పుకుంది. తరువాత ఆ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును పక్కన పెట్టి, తెట్టు (ప్రకాశం జిల్లా) వద్ద కొత్త విమానాశ్రయ నిర్మాణానికి ప్రతిపాదనలు చేసింది. గత ఏడాది కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దగదర్తి విమానాశ్రయ నిర్మాణానికి అడుగులు పడుతున్నాయి.

# లోకేష్ 2.0-అన్ని పనుల్లో స్పష్టమైన మార్పు



**విజయవాడ-సూర్య వాస్తవం:** ఏపీ మంత్రి నారా లోకేష్ లోస్పష్టమైన మార్పు కనిపిస్తోంది. ఆయన పనితీరులో సమూల మార్పులు రావడం విశేషం. రాష్ట్ర మంత్రిగా ఉంటూ బాధ్యతగా వ్యవహరిస్తున్నారు. పెద్ద ఎత్తున పెట్టుబడులను రాష్ట్రానికి తేగలుగుతున్నారు. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటున్నారు. కేంద్ర పెద్దలతో తరచూ మాట్లా డుతున్నారు. అదే సమయంలో రాజకీయంగా సొంత పార్టీని ఒంటి చేత్తో నడప గలుగుతున్నారు. చంద్రబాబు పూర్తిగా పాలనపై దృష్టి పెట్టేలా.. మిగతా వ్యవహారాలను అన్నీ తానై చూస్తున్నారు నారా లోకేష్. మరోసారి డేరింగ్ స్టెప్ వేశారు నారా లోకేష్. కూటమి ప్రతిష్టాత్మకంగా అనంతపురంలో నిర్వహిస్తున్న 'సూపర్ సిక్స్ సూపర్ హిట్ ' కార్యక్రమానికి దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నారు. నేపాల్ పరిణామాల నేపథ్యంలో అక్కడ చిక్కుకున్న ఏపీ ప్రజలను రప్పించే బాధ్యతను తీసు కున్నారు. అందుకే ఈ సభకు వెళ్లకుండా సచివాలయం నుంచి నేపాల్ నుంచి సురక్షితంగా తెచ్చే ప్రయత్నాలు చేయనున్నారు. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ నేపాల్ లో చిక్కుకున్న ఏపీ ప్రజలను రక్షించనున్నారు నారా లోకేష్. కూటమిఅధికారంలోకి వచ్చి 15 నెలలు అవుతోంది. సంక్షేమ పథకాలతో సైతం అభివృద్ధి శరవేగంగా జరుగుతోంది. అధికారంలోకి వచ్చిన వెంటనే అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారం భించింది ఏపీ ప్రభుత్వం. నిధులు సమీకరించగలిగింది. మరోవైపు పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు సైతం చురుగ్గా సాగుతున్నాయి. ఇంకోవైపు రాష్ట్రవ్యాప్తంగా మౌలిక వసతుల కల్పన కూడా జరిగింది. సంక్షేమ పథకాలు పట్టాలెక్కాయి. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, ఉచిత గ్యాస్, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, అన్న క్యాంటీన్లు.. ఇలా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయగలిగింది కూటమి ప్రభుత్వం. 16 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టుల నియామకం సైతం పూర్తి చేయగలిగింది. అందుకే 15 నెలల కూటమిపాలన సక్సెస్ కావడంతో అనంతపురం వేదికగా భారీ కార్యక్రమానికి ఈరోజు సంకల్పించింది రాష్ట్ర ప్రభుత్వం. అయితే ప్రభుత్వంతో పాటు తెలుగుదేశం పార్టీలో అత్యంత కీలకమైన నారా లోకేష్ ఈ కార్యక్రమానికి దూరంగా ఉండటం మాత్రం చిన్న విషయం కాదు. అయితే నేపాల్ పరిణామాల నేపథ్యంలో ఏపీ ప్రజల కష్టాలను గట్టెక్కించేందుకు లోకేష్ ఈ కార్యక్రమానికి దూరంగా ఉండి పోవాల్సి వచ్చింది.నేపాల్ పరిణామాల నేపథ్యంలో నారా లోకేష్ తన అనంతపురం పర్యటనను రద్దు చేసుకున్నారు. ఈరోజు ఉదయం 10 గంటలకు సచివాలయంలోని రియల్ టైం గవర్నెన్స్ సెంటర్ కు నారా లోకేష్ వెళ్తారు. రియల్ టైం గవర్నెన్స్ వేదికగా ప్రత్యేక వార్ రూమ్ ఏర్పాటు చేశారు. సంబంధిత అధికారులు తక్షణమే ఆర్టిజిఎస్ సెంటర్ కు రావాలని ఆదేశాలు జారీ చేశారు నారా లోకేష్. అక్కడ ప్రత్యేక కాల్ సెంటర్, వాట్సాప్ నెంబర్ ఏర్పాటు చేసి పరిస్థితిని సమీక్షించనున్నారు. నేపాల్ లో చిక్కుకున్న వారి వివరాలు సేకరించి కేంద్ర ప్రభుత్వ సహకారంతో తక్షణమే వారిని రాష్ట్రానికి తీసుకురానున్నారు. అత్యంత కీలకమైన ఈ బాధ్యతను వేరే నేతలకు, మంత్రులకు అప్పగించకుండా లోకేష్ స్వయంగా పర్యవేక్షిస్తుండడం విశేషం.వాస్తవానికి విదేశాల్లో చిక్కుకునే వారిని స్వస్థలాలకు తెప్పించేందుకు ఏపీ ప్రభుత్వం ప్రత్యేకంగా చర్యలు చేపట్టింది. మంత్రివర్గ ఏర్పాటు సమయంలోనే ఆ బాధ్యతలను మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కు అప్పగించింది. అయితే ఎక్కువగా విదేశాల్లో చిక్కుకున్న వారి విషయంలో మంత్రి నారా లోకేష్ చొరవ చూపుతున్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత.. విదేశాల్లో ఉండే బాధితులు ఎక్కువగా లోకేష్ ను ఆశ్రయించడం ప్రారంభించారు. లోకేష్ ను ఆశ్రయిస్తే తప్పకుండా న్యాయం జరుగుతుందని బాధితుల అభిప్రాయం. అందుకే మంగళగిరి నియోజకవర్గానికి సంబంధించి లోకేష్ గ్రీవెన్స్ సెల్ పెడితే.. రాష్ట్రంలో ఇతర ప్రాంతాలకు చెందిన ప్రజలు వచ్చి అక్కడ వినతులు అందిస్తున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఇటీవల కేంద్రం వద్ద కూడా లోకేష్ పరపతి పెరిగింది. ప్రపంచ దిగ్గజ సంస్థల ప్రతినిధులతో సైతం నారా లోకేష్ కు సాన్నిహిత్యం ఉంది. అందుకే ఏపీకి పెట్టుబడుల వరద వస్తోంది. ఇంకోవైపు విదేశాల్లో ఉండే తెలుగు ప్రజలకు సంబంధించిన సంఘాల ప్రతినిధులు సైతం లోకేష్ తో టచ్ లో ఉంటారు.

అందుకే విదేశాల్లో ఎవరికైనా ఇబ్బందులు వస్తే ముందుగా గుర్తొచ్చే పేరు నారా లోకేష్. అయితే ఇప్పుడు నేపాల్ లో అల్లకల్లోలం ఉన్న నేపథ్యంలో.. అక్కడ చిక్కుకున్న ఏపీ ప్రజలను రప్పించే గురుతుర బాధ్యతను తీసుకున్నారు నారా లోకేష్. ఓ రాజకీయ భారీ బహిరంగ సభ ప్లాన్ చేసిన తర్వాత ప్రభుత్వంతో పాటు తెలుగుదేశం పార్టీలోనూ, కూటమిలోనూ క్రియాశీలక పాత్ర పోషిస్తున్న లోకేష్ దూరంగా ఉండడం.. అది కూడా ప్రజల కోసమే కావడం నిజంగా అభినందించదగ్గ విషయం.

# అమ్మో..కేఎఫ్సీ నా...




**నిజామాబాద్-సూర్య వాస్తవం:** ఫ్రైడ్ చికెన్ అంటే ఇష్టపడని వారు ఎవరుంటారు. కారంగా.. క్రిస్పీగా.. ఇంకొంచెం ఘాటుగా.. వేడివేడి చికెన్ ముక్కలను లొట్టలు వేసుకుంటూ తింటూ.. అందులోకి కూల్ డ్రింక్ తాగుతూ ఆస్వాదించేవారు చాలామంది ఉంటారు. సాయంత్రం సమయంలో చల్లగా ఉన్న వాతావరణాన్ని.. ఇలాంటి వేడి ఫుడ్ తింటూ చాలామంది ఆస్వాదిస్తూ ఉంటారు. అందువల్లే కేఎఫ్ సీ రెస్టారెంట్లు సాయంత్రం సమయంలో విపరీతమైన రద్దీగా ఉంటాయి. దీనికి తోడు కేఎఫ్ సీ లో వినియోగదారులు కోరుకున్నట్టుగా చికెన్ లో వెరైటీలు లభిస్తుంటాయి.. లెగ్ పీస్, జాయింట్ వింగ్స్, చెస్ట్ పీస్ లు.. ఇలా రకరకాల వెరైటీలు అందుబాటులో ఉంటాయి. ఈ తరహా చికెన్ తినడం ఆరోగ్యానికి మంచిది కాదని వైద్యులు చెబుతున్నప్పటికీ చాలామంది వినిపించుకోరు. పైగా లొట్టలు వేసుకుంటూ తింటారు. అనేక సందర్భాలలో అనేక సందర్భాలలో కేఎఫ్ సీ లో చికెన్ ఆరోగ్యానికి మంచిది కాదని.. అందులో హానికరమైన పదార్థాలు ఉన్నాయని మీడియాలో వార్తలు వచ్చినప్పటికీ చాలామంది పట్టించుకోరు.

ఎక్కడో జరిగింది కదా.. కస్టమర్లు ఇలా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నప్పటికీ రెస్టారెంట్ నిర్వాహకులు మాత్రం నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారు. పైగా వెగిలిగా నవ్వారు. ఈ వీడియో ఇప్పుడు సామాజిక మాధ్యమాలలో సంచలనం సృష్టిస్తోంది. ఈ వీడియో చూసిన తర్వాత కే ఎఫ్ సీ రెస్టారెంట్లు మాత్రమే కాదు.. బయట తినాలంటేనే భయం వేస్తోందని నెటిజన్లు వాపోతున్నారు.

## గులాబీలో పొలిటికల్ ఫైట్..



**హైదరాబాద్-సూర్య వాస్తవం:** తెలంగాణ రాజకీయాల్లో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నేతల మధ్య ఉద్భవించిన విభేదాలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్), ఆయన సోదరి, బీఆర్ఎస్ బహిష్కృత నేత, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఉపరాష్ట్రపతి ఎన్నికల విషయంలో వ్యక్తం చేసిన భిన్నాభిప్రాయాలు పార్టీలో అంతర్గత సంక్షోభానికి దారితీశాయి. ఇద్దరూ కేసీఆర్ సిద్ధాంతం మేరు పనిచేస్తాంటూ వైరుధ్య ప్రకటనలు చేయడం ఇద్దరి మధ్య ఫైట్ మొదలైందా అన్న చర్చ జరుగుతోంది.కేటీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా, ఉపరాష్ట్రపతి ఎన్నికలను బహిష్కరించాలన్న నిర్ణయాన్ని ప్రకటించారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు రైతులను వేధిస్తున్నాయని, అందువల్ల బీఆర్ఎస్ ఈ ఎన్నికలకు దూరంగా ఉంటుందని ఆయన వాదించారు. ఈ నిర్ణయం వెనుక రాజకీయ వ్యూహం స్పష్టంగా కనిపిస్తుంది. తెలంగాణలో రైతు సమస్యలను ఎత్తిచూపడం ద్వారా బీఆర్ఎస్ తన సంప్రదాయ ఓటు బ్యాంకును బలోపేతం చేసుకోవాలని భావిస్తోంది. రైతు సమస్యలను కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్‌లకు వ్యతిరేకంగా ఆయుధంగా ఉపయోగించాలన్నది కేటీఆర్ వ్యూహంగా కనిపిస్తుంది. అయితే, ఈ నిర్ణయం పార్టీలోని అన్ని వర్గాల నుంచి ఏకాభిప్రాయాన్ని పొందలేదు, ముఖ్యంగా కవిత దీనిని పరోక్షంగా వ్యతిరేకించడం ద్వారా అంతర్గత విభేదాలు బయటపడ్డాయి.కవిత, బీఆర్ఎస్ ఎమ్మెల్సీగా, ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో తెలంగాణకు చెందిన జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని సమర్థించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ బిడ్డగా జస్టిస్ సుదర్శన్‌రెడ్డి గెలవాలని కోరుకోవాలని ఆమె సూచించడం ద్వారా బీఆర్ఎస్‌లోని ఒక వర్గం ఆలోచనలను ప్రతిబింబించారు. ఇది తెలంగాణ ఉద్యమ భావజాలాన్ని జాతీయ స్థాయిలో ఉన్నతంగా చాటాలని కోరుకుంటుంది. అయితే, కవిత ఈ పిలుపు బీఆర్ఎస్ అధికారిక నిర్ణయానికి విరుద్ధంగా ఉండడం ఆమె పార్టీలోని ఇతర నాయకులతో, ముఖ్యంగా కేటీఆర్‌తో, విభేదాలను సూచిస్తుంది. ఇది కూడా ఆమె సస్పెన్షన్‌కు దారితీసిన కారణాల్లో ఒకటిగా కనిపిస్తోంది.కేటీఆర్, కవితల మధ్య ఈ భిన్నాభిప్రాయాలు బీఆర్ఎస్‌లో లోతైన అంతర్గత సంక్షోభాన్ని సూచిస్తున్నాయి. కవిత సస్పెన్షన్, ఆమె తదనంతర రాజీనామా బీఆర్ఎస్‌లో అధికార పోరును మరింత స్పష్టం చేశాయి. కవిత, హరీశ్‌రావు, సంతోష్‌రావుపై తీవ్ర విమర్శలు చేస్తూ, పార్టీలో కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించడం ద్వారా, తన సొంత స్థానాన్ని బలోపేతం చేసుకోవడానికి ప్రయత్నించినట్లు కనిపిస్తుంది. అయితే, ఈ చర్య ఆమెను పార్టీ నుంచి బహిష్కరణకు గురి చేసింది. కేటీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా, ఈ సంక్షోభాన్ని నియంత్రించేందుకు కఠిన నిర్ణయాలు తీసుకున్నారు. కవిత సస్పెన్షన్‌కు ముందు ఆమె ఆరోపణలపై పార్టీ అంతర్గతంగా చర్చించినట్లు ఆయన స్పష్టం చేశారు.అన్న, చెల్లెలి ఫైట్.. ఇప్పటికే అనేక సవాళ్లు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్‌కు ఇబ్బందిగా మారనుంది. కేటీఆర్ నాయకత్వంలో పార్టీ రైతు సమస్యలను ఎత్తిచూపడం ద్వారా తిరిగి ఊపందుకోవాలని చూస్తున్నప్పటికీ, కవిత రాజీనామా, కొత్త పార్టీ స్థాపన గురించిన ప్రచారం పార్టీ ఐక్యతను బలహీనపరిచే అవకాశం ఉంది. కవిత తదుపరి రాజకీయ చర్యలు, ముఖ్యంగా కొత్త పార్టీ స్థాపన లేదా కాంగ్రెస్‌లో చేరిక వంటి అంశాలు, తెలంగాణ రాజకీయ లెక్కలను మార్చవచ్చు.

## ఇండియా, అమెరికా

# చర్చలకు వేళాయెరా..

**న్యూఢిల్లీ,-సూర్య వాస్తవం:** డొనాల్డ్ ట్రంప్ టారీఫ్‌ల బాదుడుతో భారత్, అమెరికాల మధ్య జరగాల్సిన ఆరో దశ వాణిజ్య చర్చలు అర్ధాంతరంగా వాయిదా పడ్డాయి. అయితే, ఈ చర్చలు త్వరలో న్యూఢిల్లీలో ప్రారంభం కానున్నాయని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఈ చర్చలు, ఒప్పందం ఖరారు దిశగా సాగుతాయని పేర్కొన్నాయి వ్యవసాయం, పాడి పరిశ్రమ విషయంలో భారత్ తన వైఖరికి కట్టుబడి ఉండాలని భావిస్తోంది, రైతుల ప్రయోజనాలను కాపాడటానికి మోదీ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఇటీవల ప్రధాని స్పష్టం చేశారు..సుంకాల మేఘాలు కమ్ముకున్న వేళ... భారత్, అమెరికాల మధ్య ఆరో దశ వాణిజ్య చర్చలు త్వరలోనే ప్రారంభమవుతాయని, ఒప్పందం ఖరారు కానుందని విశ్వసనీయ వర్గాలు బుధవారం వెల్లడించాయి. వాస్తవానికి ఆగస్టు చివరి వారంలోనే ఈ చర్చలు జరగాల్సి ఉండగా.. భారత్‌పై ట్రంప్ 50 శాతం అదనపు సుంకాలు విధించడంతో వాయిదా పడ్డాయి. ఈ చర్చలు న్యూఢిల్లీలోనే జరిగే అవకాశం ఉందని పేర్కొన్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సైతం భారత్‌తో వాణిజ్య చర్చలు పున:ప్రారంభమవుతాయని ట్రూత్ సోషల్‌లో హింట్ ఇచ్చారు. వాణిజ్య అడ్డంకులను అధిగమించడానికి ఇరు దేశాలూ చర్చలు కొనసాగిస్తున్నాయని ఆయన తెలిపారు."రాబోయే వారాల్లో నా ఆప్త మిత్రుడు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో మాట్లాడటానికి నేను ఎదురు చూస్తున్నాను. మన రెండు గొప్ప దేశాలకు విజయవంతమైన ముగింపుకు రావడంలో ఎటువంటి ఇబ్బంది ఉండదు " అని ట్రంప్ పోస్ట్ పెట్టారు. వైట్‌హౌస్ వద్ద ట్రంప్ మాట్లాడుతూ.. భారత్-అమెరికా మైత్రిని చాలా ప్రత్యేకమైన సంబంధంగా పేర్కొంటూ.. మోదీ, తాను స్నేహితులుగా ఉంటామని నొక్కి చెప్పారు.

ఈ ప్రకటన చేసిన కాసేపటికే ట్రంప్ తన సొంత సామాజిక మాధ్యమం ట్రూత్ సోషల్‌లో పై విధంగా స్పదించారు. 'బాధపడాల్సిన పని లేదు. మనకు సందర్భానుసారంగా క్షణాలు మాత్రమే ఉంటాయి' అని అన్నారు.ట్రంప్ పోస్ట్‌పై కూడా ప్రధాని మోదీ సానుకూలంగా స్పందించారు. భారత్-అమెరికా ద్వైపాక్షిక సంబంధాలపై ట్రంప్ సానుకూల ఆలోచనలను తాను అభినందిస్తున్నానని, పరస్పరం స్పందిస్తున్నానని మోదీ అన్నారు. అయినప్పటికీ ట్రంప్ పదే పదే డిమాండ్ చేస్తున్నది ఏమిటంటే అక్టోబర్ గడువు నాటికి ఒక ఒప్పందం లేదా కనీసం ముందస్తు ఫ్రేమ్‌వర్క్ ఇరుపక్షాలు ఆశిస్తున్నాయని వర్గాలు తెలిపాయి.అయితే, భారత్ వ్యవసాయం, పాడి పరిశ్రమపై తన వైఖరికి కట్టుబడి ఉండాలని కోరుకుంటుంది. చౌకైన అమెరికన్ వస్తువులు ఈ మార్కెట్లను నీరుగార్చడానికి, కోట్లాది మంది రైతులు, పశు పెంపకందారులు, మత్స్యకారులు, మహిళల జీవనోపాధిని దెబ్బతీస్తాయని భారత్ భావిస్తోంది.

దీంతో పాటు మొక్కజొన్న, సోయాబీన్, యాపిల్, బాదం, ఇథనాల్ వంటి ఉత్పత్తులపై సుంకాలను తగ్గించాలనే ప్రతిపాదనలను కూడా భారతదేశం తోసిపుచ్చింది. దీనిని అనుమతించడం వల్ల భారత రైతులపై ప్రభావం పడుతుందని కేంద్రం వాదిస్తోంది. ఢిల్లీలోని ఎర్రకోట నుంచి చేసిన స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో 'రైతులు, మత్స్యకారులు, పశువుల పెంపకం దారులకు సంబంధించిన ఏదైనా హానికరమైన విధానానికి వ్యతిరేకంగా మోదీ గోడలా నిలబడుతున్నారు... భారత్ ఈ విషయంలో ఎప్పటికీ రాజీపడబోదని' మోదీ ఖరాఖండీగా చెప్పారు.




# తండ్రైన వరుణ్ తేజ్.. పండంటి మగబిడ్డకు జన్మనిచ్చిన లావణ్య త్రిపాఠి

హైదరాబాద్ : సినీనటుడు వరుణ్ తేజ్ తండ్రి అయ్యారు. బుధవారం ఉదయం హైదరాబాద్‌లోని రెయిన్‌బో ఆసుపత్రిలో లావణ్య త్రిపాఠి పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చారు. ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అభిమానులు ఈ జంటకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. మరోవైపు చిరంజీవి కూడా 'మన శంకరవరప్రసాద్‌గారు' సెట్స్ నుంచి నేరుగా ఆసుపత్రికి వెళ్లి వరుణ్, లావణ్యలకు శుభాకాంక్షలు తెలిపారు. తాము తల్లిదండ్రులం కానున్నట్లు వరుణ్ తేజ్ మే నెలలో సోషల్ మీడియా వేదికగా తెలిపారు. 'జీవితంలో అత్యంత అందమైన పాత్ర పోషించనున్నాను. కమింగ్ సూన్' అనే క్యాప్షన్‌తో శుభవార్తను పంచుకున్నారు. తాజాగా వీరికి బాబు పుట్టడంతో మెగా ఇంట్లో సందడి వాతావరణం నెలకొంది. సెలబ్రిటీలు ఈ జంటకు విషెస్ చెబుతున్నారు. లావణ్య త్రిపాఠిని వరుణ్ తేజ్ ప్రేమ వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే. 2017లో 'మిస్టర్' సినిమా కోసం వరుణ్ - లావణ్య తొలిసారి



కలిసి నటించారు. అప్పుడే ఇద్దరూ మంచి స్నేహితులయ్యారు. 2023 నవంబర్ 1న ఇటలీలోని టస్కానీ వేదికగా వీరిద్దరూ వివాహం చేసుకున్నారు.

# వచ్చే దసరాకు 'వాయుపుత్ర'




మన ఇతిహాసాలలో వాయుపుత్రుడు హనుమంతుడు ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉన్నారు. సప్త చిరంజీవులలో ఒకరైన హనుమంతుడు.. తన బలం, భక్తితో కాలాన్ని అధిగమించిన శాశ్వత యోధుడు. అలాంటి గొప్ప యోధుడి కథతో 'వాయుపుత్ర' చిత్రం రూపొం దుతోంది. ఇది పర్వతాలను కదిలించిన భక్తి కథ కూడా. ఇది తరాలను తీర్చిదిద్దిన మరియు ప్రేరే పించిన హనుమంతుడి అచంచల విశ్వాసాన్ని సంగ్రహిస్తుంది. చందూ మొండేటి దర్శకత్వంలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్న ఈ చిత్రం.. చరిత్ర, భక్తి, ఆధునిక దృశ్యాల యొక్క ఉత్కంఠభరితమైన కలయికను హామీ ఇస్తుంది. భారీస్థాయిలో 3D యానిమేషన్ చిత్రంగా రూపుది ద్దుకుంటున్న 'వాయుపుత్ర', హనుమంతుని కాలాతీత కథను గొప్ప దృశ్యకావ్యంగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానుంది. 2026 దసరాకు తెలుగు, హిందీ, తమిళం, మలయాళం మరియు కన్నడ భాషలలో ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో అడుగుపెట్టనుంది. ఈ చిత్ర ప్రకటన సందర్భంగా విడుదల చేసిన పోస్టర్ ఆకట్టుకుంటోంది. హనుమంతుడు కొండపై నిలబడి, దహనమవుతున్న లంకను చూస్తున్న శక్తివంతమైన పోస్టర్.. ఈ సినిమా అందించాలనుకుంటున్న ఇతిహాస స్థాయి మరియు ఆధ్యాత్మిక లోతును సంపూర్ణంగా సంగ్రహిస్తుంది. ఇది కేవలం సినిమా కాదు, థియేటర్లను దేవాలయాలుగా మార్చే పవిత్ర దృశ్యం. మునుపెన్నడూ లేని విధంగా భక్తి పారవశ్యంలో ముంచేయడానికి ప్రేక్షకులను ఆహ్వానిస్తోంది. 'వాయుపుత్ర' ఒక సినిమాటిక్ మైలురాయిగా, విశ్వాసం, శౌర్యం, విధి యొక్క వేడుకగా మారనుంది. కథకుడిగా చందూ మొండేటి దార్శనికత, నిర్మాతగా నాగవంశీ నైపుణ్యంతో 'వాయుపుత్ర' భారతీయ సినిమాని పునర్ని ర్వచిం చటానికి సిద్ధంగా ఉంది. హృద యపూర్వక కథనాన్ని అద్భుతమైన 3D యానిమేషన్ విజువల్స్‌తో మిళితం చేసి, మన అత్యంత గౌరవనీయమైన సాంస్కృతిక చిహ్నాలలో ఒకటైన ప్రపంచంలోకి ప్రేక్షకులను తీసుకెళ్లనుంది. 'వాయుపుత్ర' చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి. చిత్రం: వాయుపుత్ర, దర్శకత్వం: చందూ మొండేటి, నిర్మాత: సూర్యదేవర నాగవంశీ, నిర్మాణ సంస్థ: సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, పీఆర్ఓ: లక్ష్మీవేణుగోపాల్



# సూపర్-4లోనూ అదే రోజు




## - ఆసియాకప్ మహిళల హాకీలో కొరియాపై భారత్ గెలుపు

హాంగ్జౌ: ఆసియాకప్ మహిళల హాకీ సూపర్-4లోనూ భారతజట్టు అదే జోరును కనబర్చింది. గ్రూప్-బిలో వరుసగా మూడు విజయాలతో సూపర్-4కు చేరిన భారత మహిళలజట్టు బుధవారం జరిగిన తొలి మ్యాచ్‌లో కొరియాపై 4-2గోల్స్ తేడాతో విజయం సాధించింది. పాల్కే, సంగీత, లాల్‌రెమిసిమి, రుతుజ ఒక్కో గోల్స్ కొట్టారు. మ్యాచ్ ప్రారంభమైన 2వ ని.లోనే పాల్కే గోల్ చేయడంతో భారత్ 1-0 ఆధిక్యతలోకి నిలిచింది. కానీ రెండో అర్ధభాగంలో ఏ జట్టూ గోల్ చేయలేదు. మూడో క్వార్టర్‌లో భారత్ 2గోల్స్, కొరియా ఒక గోల్ కొట్టాయి. సంగీత(32వ ని.లో), లాల్‌రిమిసిమి(40వ ని.లో) ఒక్కో గోల్ కొట్టారు. మరోవైపు కొరియా తరపున కిమ్ యు(33వ ని.లో) ఒక గోల్ చేయడంతో భారత్ 3-1గోల్స్ ఆధిక్యతలో నిలిచింది.

నిర్ణయాత్మక నాల్గో, చివరి క్వార్టర్‌లో కిమ్ యు(53వ ని.లో) మరో గోల్ చేయడంలో భారత్ ఆధిక్యత 3-2గోల్స్ ఆధిక్యతకు తగ్గింది. మ్యాచ్ ముగియడానికి ఒక్క నిమిషం ముందు రుతుజ గోల్ చేయడంలో భారత్ 4-2గోల్స్‌తో విజయ ఢంకా మోగించింది. గురువారం భారతజట్టు ఆతిథ్య చైనాతో తలపడనుంది.

# కుల్దీప్, దూబే మాయ

## యుఎఇపై భారత్ ఘన విజయం - ఆసియాకప్ క్రికెట్ టోర్నీ




దుబాయ్: టీమిండియా స్పిన్నర్ కుల్దీప్ మాయాజాలానికి తోడు శివమ్ దూబే ఆల్‌రౌండ్ ప్రతిభ, హైదరాబాద్ బ్యాటర్ అభిషేక్ శర్మ ధనా ధన్ బ్యాటింగ్.. వెరసి ఆతిథ్య యునైటెడ్ అరబ్ ఎమిరేట్(యుఎఇ)పై భారత్ ఘన విజయం సాధించింది. తొలుత టీమిండియా స్పిన్నర్లు సమిష్టిగా చెలరేగడంతో యుఎఇ జట్టును కేవలం 57పరుగులకే ఆలౌట్ చేసి.. ఆ లక్ష్యాన్ని భారతజట్టు 4.3 ఓవర్లలో కేవలం ఒక వికెట్ కోల్పోయి సునాయాసంగా ఛేదించి బోణీ కొట్టింది. ఆసియాకప్ టోర్నీలో భాగంగా బుధవారం జరిగిన గ్రూప్-ఎ తొలి లీగ్ మ్యాచ్‌లో ఆతిథ్య యుఎఇ జట్టుపై భారతజట్టు 9వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలుత యుఎఇని 13.1 ఓవర్లలో 57పరుగులకే ఆలౌట్ చేయడంతో న్యూజిలాండ్ చేతిలో 2003లో 66పరుగులకు ఆలౌటైన చెత్త రికార్డును యుఎఇ టీమిండియాపై నెలకొల్పింది. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు శుభారంభం లభించింది. ఓపెనర్లు అలీషాన్(22), కెప్టెన్ వాసీమ్(19) కలిసి తొలి వికెట్‌కు 26పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. వీరిద్దరూ ఔటయ్యాక యుఎఇ జట్టు బ్యాటర్లు ఇలా వచ్చి అలా వెళ్లారు. ఆ తర్వాత వచ్చిన 8మంది బ్యాటర్లు కనీసం మూడంటే మూడు పరుగుల స్కోర్‌ను కూడా కొట్టలేకపోయారు. తొలి వికెట్ 26పరుగుల వద్ద కోల్పోయిన యుఎఇ జట్టు మో 31పరుగులకు మిగిలిన 9వికెట్లను కోల్పోవడం విశేషం. మరోవైపు టీమిండియా మిస్టరీ స్పిన్నర్లు కుల్దీప్(4/7), దూబే(3/4), వరుణ్ చక్రవర్తి(1/4) యుఎఇ బ్యాటర్లను పెవీలియన్‌కు పంపడంలో సఫలీకృతులయ్యారు. టాస్ గెలిచిన భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ బౌలింగ్ ఎంచుకున్నాడు. ఆతిథ్య జట్టుపై ఎలాంటి ప్రయోగాలకు తావులేకుండా బలీయ జట్టుతోనే భారత్ బరిలోకి దిగింది. హార్దిక్, దూబే, అక్షర్ ఆల్‌రౌండర్లకు తోడు పేసర్ల కోటాలో బుమ్రా, స్పిన్నర్ల కోటాలో వరుణ్, కుల్దీప్‌లతో భారతజట్టు బరిలోకి దిగింది.

స్కోర్‌బోర్డు: యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఇన్నింగ్స్: ఆలీషాన్ (బి)బుమ్రా 22), వాసీం (ఎల్‌బి)కుల్దీప్ 19, ముహమ్మద్ (సి)కుల్దీప్ (బి)వరుణ్ చక్రవర్తి 2, రాహుల్ చోప్రా (సి)శుభ్‌మన్ (బి)కుల్దీప్ 3, ఆసిఫ్ ఖాన్ (సి)సంజు (బి)దూబే 2, హర్షిత్ (బి)కుల్దీప్ 2, ధృవ్ పరషార్ (ఎల్‌బి)దూబే 1, సిమ్రన్‌జీత్ (ఎల్‌బి)అక్షర్ 1, హైదర్ అలీ (సి)సంజు (బి)కుల్దీప్ 1, జునైద్ (సి)సూర్యకుమార్ (బి)దూబే 0, రోహిద్ ఖాన్ (నాటౌట్) 2, అదనం 2. (13.1ఓవర్లలో ఆలౌట్) 57పరుగులు.

వికెట్ల పతనం: 1/26, 2/29, 3/47, 4/48, 5/50, 6/51, 7/52, 8/54, 9/55, 10/57

బౌలింగ్: హార్దిక్ 1-0-10-0, బుమ్రా 3-0-19-1, అక్షర్ 3-0-13-1, వరణ్ చక్రవర్తి 2-0-4-1, కుల్దీప్ 2.1-0-7-4, దూబే 2-0-4-3.

ఇండియా ఇన్నింగ్స్: అభిషేక్ శర్మ (సి)హైదర్ అలీ (బి)జునైద్ సిద్ధిక్ 30, శుభ్‌మన్ (నాటౌట్) 20, సూర్యకుమార్ యాదవ్ (నాటౌట్) 7, అదనం 3. (4.3ఓవర్లలో వికెట్ నష్టపోయి) 60 పరుగులు.

వికెట్ల పతనం: 1/48 బౌలింగ్: హైదర్ 1-0-10-0, రోహిద్ 1-0-15-0, ధృవ్ పరషార్ 1-0-13-0, జునైద్ 1-0-16-1, సిమ్రన్‌జీత్ 0.3-0-6-0.

# వర్మ మౌనం వెనుక వ్యూహం



**కాకినాడ – సూర్య వాస్తవం :** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తోన్న కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో ఏ అధికారిక కార్యక్రమాల్లోనూ ఒక్క వర్మ తప్ప తెలుగు దేశం పార్టీ ద్వితీయ శ్రేణి నాయకత్వం ఎందుకు కనిపించడం లేదు. దీనికి బదులు దొరకని ప్రశ్నగా పిఠాపురం నియోజకవర్గంలో టీడీపీ పరిస్థితి కనిపిస్తోంది. మన అనే భావన ఉంటే ఎంతదూరమైనా వెళ్తాం.. తీరా అక్కడకు వెళ్లాక ఎవ్వరూ పట్టించు కోకపోతే.. కనీసం పలుకరింపునకు కూడా నోచు కోకపోతే.. అక్కడ ఇమడలేని పరిస్థితి ఎదురవుతుంది.. ఆరోజు ఏదోలా సమయం గడిపి రేపన్నాక వెళ్లేందుకు కూడా ఇష్ట పడం.. సరిగ్గా ఇలానే ఉందట పిఠాపురం నియోజకవర్గంలోని తెలుగు తమ్ముళ్ల పరిస్థితి. పిలవని పేరంటానికి మనదే కదా అని వెళితే కనీస గుర్తింపు లేని చోట ఇమడలేక.. అటు బయట చెప్పుకోలేక సతమత మవుతున్నారట పిఠాపురంలోని తెలుగు తమ్ముళ్లు. నియోజకవర్గ నాయకునితో చెప్పుకుందామంటే కొన్ని సందర్భాల్లో ఆయనకే ఏమీ తెలియని పరిస్థితి ఎదుర్కొంటున్నారని, ఇక ఆయన మాకే న్యాయం చేస్తాడని లోలోన మధన పడిపోతున్నారట.. పై అధిష్టానికి చెప్పుకుందామంటూ ఇదంతా కావాలనే వర్మ చేస్తున్నారా అన్న ప్రచారంతో ముందుకు అడుగు పడక తెగ ఫీల్ అయిపోతున్నారట. కేడర్ పరిస్థితి ఇలా ఉంటే ఇక టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ వర్మ పరిస్థితి మరో విధంగా ఉంది. ప్రాధాన్యత లేకుండా పోయిన తెలుగు తమ్ముళ్లను సంతృప్తి పరచలేక.. మరోపక్క అధిష్టానాన్ని ప్రశ్నించలేక సంకట పరిస్థితిని ఎదుర్కొంటున్నారట. మొత్తంమీద పిఠాపురం కూటమిలో మాత్రం నివురుగప్పిన నిప్పులా ఉన్న పరిస్థితి ఎప్పుడు లావా మాదిరి ఉప్పొంగుతుందా అనేలా పరిస్థితి ఉందని అర్థం అవుతుంది..పవన్ కల్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురంలో తెలుగుదేశం పార్టీకి సంకట పరిస్థితి ఎదుర్కొంటుందా అన్న ప్రశ్నకు టీడీపీ కార్యకర్తలు ఔననే సమాధానం చెబుతున్నారు. ఇక్కడ జరుగుతున్నవే అధికారిక కార్యక్రమాలకు తెలుగు తమ్ముళ్లకు ఏ కబురు ఉండటం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పిఠాపురంలో ఆది నుంచి టిడిపి వర్సెస్ జనసేనగానే పరిస్థితి ఉంది. తొలినాళ్లలో వర్మకు సీటు విషయంలో అలజడి రేగిన తర్వాత చంద్రబాబు హామీతో ఆయన వెనక్కి తగ్గి పవన్‌కు మద్దతు నిలిచారు. అయితే ఆ తర్వాత జరిగిన పరిణామాలలో పవన్ వెంటే నడుస్తోన్న వర్మ పలు సందర్భాల్లో చేదు అనుభవాల్ని ఎదుర్కొన్న పరిస్థితి కనిపించింది. అయితే తన అసహనాన్ని ఏ మాత్రం బయటపడకుండా జాగ్రత్త పడ్డ వర్మ తన వెంట ఉండే పార్టీ నాయకులకు దక్కని గౌరవంపై మాత్రం చాలా అసంతృప్తిలో ఉన్నారన్నది ఆయన అనుచరుల మాట. ఇదిలా ఉంటే నియోజకవర్గంలో మాత్రం ముందునుంచీ ఉన్నట్లే టిడిపి–జనసేన మధ్య ఎడమోహం పెడమోహంగానే ఉంది పరిస్థితి. మూడు పార్టీలు కలిసి చేసిన కార్యక్రమాల్లో కనీసం పట్టుమని పది మంది టీడీపీ నాయకులు లేని విధంగా పరిస్థితి మారింది. పదవుల పంపకాల్లో అధిష్టానమే అన్ని లెక్కలు చూస్తోందని సర్ధుకుపోతున్నా.. ఆఖరికి ఎవరికి ఏ పదవి వచ్చినా సర్ధుకుపోతున్నారట.

ఎందుకంటే పాలన పెత్తనంలో తమకు ఎటువంటి అవకాశం ఇవ్వడం లేదన్న నిస్తేజంలో అసలు మాకు పదవుందా.. అని ప్రశ్నిస్తూ టిడిపి నేతలు బాహాటంగా విమర్శిస్తున్నారు. దీనిపై వర్మ ఎన్నిసార్లు అధిష్టానం దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోవడంతో తెలుగు తమ్ముళ్లకు ఏం చేయాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది. పిఠాపురం పేరు చెబితే ప్రస్తుతం పవన్ మాటే వినిపిస్తోంది. దీంతో టిడిపిని నమ్ముకున్న వారికి కేవలం టిడిపి ప్రచార కార్యక్రమాలు తప్పితే పథకాలు, వాటి అమలకు సంబంధించి అధికారికంగా కబుర్లు రావడం లేదని టిడిపి నేతలే చెబుతున్నారు. తమ అధినాయకుడు నిత్యం టెలికాన్ఫరెన్స్ లలో కబుర్లు తప్పితే తమకు ఎటువంటి అవకాశాలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కాలంలో పురుషోత్తపట్నం వాటర్ పంపింగ్ ప్రారంభానికి పిఠాపురం టిడిపి ఇన్‌ఛార్జి వర్మకు ఎటువంటి కబురు రాలేదు. పిఠాపురం జైగణేష్ ఆలయ ఉత్సవాలకు సంబంధించి ఛైర్మన్ అభ్యర్థిగా ఉన్న టిడిపి సీనియర్ నేత కొరుప్రోలు శ్రీనుకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా జనసేన నేతలే సమీక్ష నిర్వహించేశారు. దీనిపై కొరుప్రోలు శ్రీను సోషల్ మీడియాలో బాహాటంగానే ఆవేదన వ్యక్తం చేశారు. తనకు జరిగిన అవమానంపై ఓ వీడియోను విడుదల చేశారు. పాదగయలో జరిగిన సామూహిక వరలక్ష్మి వ్రతాలకు సంబంధించి ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్ ఆధ్వర్యంలో అధికారులు, జనసేన నాయకులే ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కానీ టిడిపి నేతలకు పిలుపు రాకపోవడంతో దీనిపైనా వారు గుర్రుగా ఉన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే జనసేన అధికారికంగా జరిపే కార్యక్రమాలకు టిడిపికి ఎటువంటి సమాచారం ఉండకపోవడంతో టిడిపిని పూర్తిగా విస్మరించారా అనే అనుమానాలు కలుగుతున్నాయి.

పిఠాపురం టిడిపి ఇన్‌ఛార్జిగా ఉన్న వర్మ మౌనం వెనుక కారణం ఏంటి అన్న చర్చ స్థానికంగా కొనసాగుతోంది.. పార్టీ నాయకులు, కార్యకర్తలు నిత్యం తమ ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకువచ్చినా కంగారు పడకండి అన్న సమాధానమే వినిపిస్తోందట.. అయితే అధిష్టానం కూడా వర్మ మాటను పట్టించుకోవడం మానేసిందా.. సమస్య నేరుగా డిప్యూటీ సీఎం పవన్‌ది కావడంతో టిడిపి అధిష్టానం లైట్ తీసుకుంటుందా అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇది అర్థమైన వర్మ జనసేనతో సర్ధుకుపోయేందుకు ట్రై చేస్తున్నారన్నట్లు సంకేతాలు కనిపిస్తున్నాయి. అయితే అధికారులు మాత్రం ప్రభుత్వ కార్యక్రమాలకు వర్మను పిలిచే విషయంలో కాస్త ఇబ్బందులు పడుతున్నట్లు సమాచారం.

# రూ.250 లతో వైజాగ్ టూర్




**విశాఖపట్టణం– సూర్య వాస్తవం :** శాఖను సందర్శించాలనుకునేవారికి అదిరిపోయే వార్త. వైజాగ్‌లో పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం డబుల్ డెక్కర్ బస్సులను అందుబాటులోకి తెచ్చింది. సీఎం చంద్రబాబు ఇటీవల రెండు డబుల్ డెక్కర్ బస్సులను ప్రారంభించారు. ఈ బస్సులలో పెద్దలు రూ.250, పిల్లలు రూ.100 చెల్లిస్తే 24 గంటలు చెల్లేలా టికెట్ ఇస్తారు. దీని సాయంతో నగరంలోని పర్యాటక ప్రాంతాలను అద్దాల బస్సులో చూస్తూ చుట్టేసే వీలుంది.సాగర తీరం విశాఖపట్నం సందర్శనకు నిత్యం ఎంతోమంది పర్యాటకులు తరలి వస్తుంటారు. చారిత్రక ప్రదేశాల నుంచి ప్రకృతి సౌందర్యాల వరకూ విశాఖ కేరాఫ్ అడ్రస్. సింహాచలం వంటి ఆధ్యాత్మిక ప్రదేశాలు కూడా ఉండటంతో.. భక్తులు కూడా విశాఖకు క్యూ కడుతుంటారు. ఇక సమీపంలోనే అరకు ఉండటంతో ఇతర రాష్ట్రాల నుంచి కూడా ఇక్కడకు విచ్చేస్తుంటారు. వర్షాకాలంలో అరకు లోయ కొత్త అందాలు సంతరించుకుంటూ ఉంటుంది. దీంతో పర్యాటకుల తాకిడి మరింత అధికంగా ఉంటుంది. ఈ నేపథ్యంలో విశాఖ వచ్చే సందర్శకులకు ప్రత్యేక థ్రిల్ పంచేందుకు, అలాగే విశాఖలో పర్యాటక రంగం అభివృద్ధికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలోనే విశాఖలో తాజాగా డబుల్ డెక్కర్ బస్సులను అందుబాటులోకి తెచ్చింది ప్రభుత్వం.సీఎం నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా విశాఖలో పర్యాటక శాఖ రెండు డబుల్ డెక్కర్ బస్సులను పర్యాటకులు, స్థానికుల కోసం అందుబాటులోకి తెచ్చిన సంగతి తెలిసిందే. ఈ డబుల్ డెక్కర్ బస్సులను ఆర్కే బీచ్ నుంచి తొట్లకొండ వరకు నడుపుతున్నారు. అద్దాల బస్సులో కూర్చుని సాగర తీరం అందాలను వీక్షించేలా ఈ డబుల్ డెక్కర్ బస్సులను ఏర్పాటు చేశారు. మొత్తం 16 కిలోమీటర్ల మేరకు ఈ బస్సులు నడుస్తున్నాయి. ఈ డబుల్ డెక్కర్ బస్సులలో పెద్దలకు రూ.250, పిల్లలకు రూ.100 చొప్పున టికెట్ ధర నిర్ణయించారు. అయితే ఇందులో ప్రత్యేకమైన సౌకర్యం ఏమిటంటే.. ఎక్కడైనా దిగి, ఎక్కడైనా ఎక్కొచ్చు. అలాగే 24 గంటల పాటు ఈ టికెట్ చెల్లుతుంది. టికెట్ కౌంటర్లను కూడా రెండుచోట్ల ఏర్పాటు చేశారు. రుషికొండ బీచ్‌తో పాటుగా, ఆర్కే బీచ్ వద్ద టికెట్ కౌంటర్లు అందుబాటులోకి ~చ్చారు.మరోవైపు ప్రతి గంటకూ ఓ బస్సు ఉండేలా ఈ డబుల్ డెక్కర్ బస్సులను నడుపుతున్నారు. ఆర్కే బీచ్ వద్ద మొదలుపెడితే.. టీయూ142, సబ్‌మెరైన్ మీదుగా సీ హారియర్ అండ్ హెలికాప్టర్ మ్యూజియం, వైజాగ్ మ్యూజియం, వీఎంఆర్‌డీఏ పార్కుతో పాటుగా, కైలాసగిరి రోప్‌వే, తెన్నేటి పార్కు, వైజాగ్ జూ పార్కు, ఇస్కాన్ టెంపుల్, శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయం, రుషికొండ బీచ్ జంక్షన్, తొట్లకొండ వరకు ఈ డబుల్ డెక్కర్ బస్సులు అందుబాటులో ఉన్నాయి. ప్రతి రోజూ ఉదయం 9 నుంచి రాత్రి 7 వరకూ ఈ డబుల్ డెక్కర్ బస్సులు నడుస్తాయిమరోవైపు ముందుగా చెప్పుకున్న విధంగా ఈ డబుల్ డెక్కర్ బస్సుల నుంచి ఏ స్టాప్ వద్ద అయినా దిగొచ్చు. ఆ ప్రాంతాన్ని సందర్శించిన తర్వాత వెనకాలే వచ్చే మరో బస్సులో ఎక్కేందుకు వీలుంది. ఈ సమాచారాన్ని పర్యాటకులకు గైడ్‌లు అందిస్తారు. ఉదాహరణకు మీరు కైలాసగిరి రోప్ వే చూద్దామని అక్కడ దిగిపోయారనుకోండి. కైలాసగిరి రోప్‌వే చూసిన తర్వాత.. ఆ వెనకాలే వచ్చే డబుల్ డెక్కర్ బస్సు ఎక్కే అవకాశం ఉంది. గైడ్‌లకు ఫోన్ చేస్తే ఆ బస్సు ఏ సమయానికి అక్కడకు చేరుకుంటుందనే వివరాలు తెలియజేస్తారు. ఆ రకంగా మీ ట్రిప్ ప్లాన్ చేసుకోవచ్చని అధికారులు చెప్తున్నారు.




# వైసీపీ పార్టీకి తీరని లోటు.. జక్కల ఆదిశేష మరణం

### - అంతక్రియలో పాల్గొన్న వైసీపీ శ్రేణులు



తనకల్లు – సూర్య వాస్తవం,సెప్టెంబర్ 11: సత్య సాయి జిల్లా మండల పరిధిలోని బొంతలపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్సీపి రాష్ట్రమాజీ సీఈసీ సభ్యులు జక్కల ఆదిశేషు పవిత్రమైన ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబ సభ్యులకు ఆ దేవుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని స్మరించుకుంటూ వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పూల శ్రీనివాసరెడ్డి భగవంతుని ప్రార్థించారు. అశేష జన వాహినితో వైయస్సార్సీపి కార్యకర్తల మధ్య గురువారం రోజు స్వగృహంలో బొంతలపల్లి గ్రామంలో అంతక్రియలు ముగిశాయి.

# అనంతపురం జిల్లా నూతన కలెక్టర్ గ ఓ.ఆనంద్



అనంతపురం కలెక్టరేట్ – సూర్య వాస్తవం, సెప్టెంబర్ 11: అనంతపురం జిల్లా కొత్త కలెక్టర్గా ఓ.ఆనంద్ నియమి తులయ్యారు. కేరళ రాష్ట్రం మలప్పురంలో జన్మించిన ఆయన కేరళ యూనివర్సిటీలో బీటెక్ పట్ట భద్రు డయ్యారు. 2016 ఐ ఏ ఎస్ బ్యాచ్కు చెందిన ఆనంద్ కేవలం 24 ఏళ్ల వయస్సులోనే ఐ ఏ ఎస్ అయ్యారు. యూ పి ఎస్ సి పరీక్షలో ఆల్ ఇండియా 33వ ర్యాంక్ సాధించారు. ప్రస్తుత కలెక్టర్ డా. వినోద్ కుమార్ బాపట్ల జిల్లా కలెక్టర్గా నియమితులయ్యారు.

# ఇళ్లల్లో చోరీలకు పాల్పడే దొంగకు రెండేళ్ల జైలు శిక్ష



మదనపల్లె – సూర్య వాస్తవం, సెప్టెంబర్ 11: ఇళ్లల్లో చోరీలకు పాల్పడే దొంగకు రెండేళ్ల జైలు శిక్ష విధిస్తూ మదనపల్లె రెండవ అదనపు జుడిసియల్ కోర్టు జడ్జి గురువారం తీర్పు చెప్పారు. టూ టౌన్ సీఐ రాజారెడ్డి తెలిపిన వివరాల మేరకు.. మదనపల్లి టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జతీ.చీశీ. 64/2021, 969/2021లలో రెండు ఇళ్లల్లో దొంగ తనం చేసిన కేసులో చీకిల గుట్టలో ఉండే ముద్దాయి కావడి సోమ శేఖర్ ను అప్పటి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిం దన్నారు. కోర్టు పూర్వాపరాలను విచారించి, నిందితుడిపై నేరం రుజువు కావడంతో రెండేళ్ల జైలు శిక్షతోపాటు 1000 రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారని సీఐ తెలిపారు.

# గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టి చేనేత కార్మికుడు దుర్మరణం



**మదనపల్లె – సూర్య వాస్తవం, సెప్టెంబర్ 11:** అన్నమయ్య జిల్లాలోని మదనపల్లి మండలంలో గురువారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి చేనేత కార్మికుడు దుర్మరణం చెందాడు. ఈ విషాదకర ఘటనకు సంబంధించి తాలూకా పోలీసుల కథనం.. మదనపల్లి ఎస్టేట్లో కాపురం ఉండే గురుమూర్తి కొడుకు వి.నాగార్జున (29) చేనేత కార్మికుడుగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. వాల్మీకిపురం మండలం, చింతపర్తిలో ఉన్న తన భార్య లావణ్య వద్దకు బైక్లో వెళుతుండగా మార్గమధ్యంలోని కాశీరావు పేట హైవే పై గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి అక్కడి కక్కడే మృతి చెందాడు.

# స్కూల్ వద్ద పబ్లిక్ టాయిలెట్ తొలగించండి

### - ఎమ్మెల్యేని కోరిన హెడ్ మాస్టర్

**తిరుపతి –సూర్య వాస్తవం, సెప్టెంబర్ 11:** టిపిపిఎం స్కూల్ ప్రధాన గేట్ వద్ద మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఏర్పాటు చేసిన పబ్లిక్ టాయిలెట్ ను తొలగించాలని హెడ్మాస్టర్ మురుగన్ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులును కోరారు. సమగ్ర శిక్షా, పాఠశాల విద్యా శాఖ ఆధ్వర్యంలో జరిగిన మెడికల్ అసెస్మెంట్ క్యాంప్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యేకి మురుగన్ పబ్లిక్ టాయిలెట్ తొలగించాలని వినతి పత్రం ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే పబ్లిక్ టాయిలెట్ ను పరిశీలించడంతో పాటు విష్ణునివాసం అనుకుని డ్రైనేజీ కాలువ పొంగి పొర్లుతుండటంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నట్లు హెడ్ మాస్టర్ మురుగన్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అధికారులతో మాట్లాడి విద్యార్థుల ఇబ్బందులు పరిష్కరిస్తామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు.




PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )